నేటి దినపత్రిక **సూర్య** ఉత్తరాంధ్ర

www.suryaa.com

సోమవారం 5-8-2024 పేజీలు 5

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం విజయనగరం శ్రీకాకుళం




# విశాఖలో భారీ రికవరీ మేళా





**విశాఖపట్నం, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** విశాఖ సిటీ పోలీసులు ఇటీవల ఛేధించిన పలు కేసుల్లో రికవరీని ఆదివారం మీడియాకు ప్రదర్శించారు. బంగారం, వెండి, నగదుతోపాటు వివిధ వస్తు సామాగ్రిని దొంగల్నించి రికవరీ చేసినట్టు నగర పోలీస్ కమిషనర్ డా? శంకబ్రత బగ్చీ, జేసీపీ కె.ఫకీరప్ప ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్రైం డీసీపీ ఎం.వెంకటరత్నం, జోన్-1 క్రైం ఏసీపీ వెంకటరావు సహా పలువురు సీఐలు, నేర విభాగ సిబ్బంది పాల్గొన్నారు. భారీ రికవరీ మేళా సందర్భంగా బాధితులు.. పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# విశాఖ రైల్వే స్టేషన్‌లో కోర్బా ఏసీ బోగీ దగ్ధం

-ప్రయాణీకులు లేకపోవడంతో తప్పిన భారీ ప్రమాదం -ఊపిరి పీల్చుకున్న రైల్వే అధికారులు -ఒక బోగీ పూర్తిగా...రెండు బోగీలు పాక్షికంగా దగ్ధం -భారీ ఎత్తున ఆస్తి నష్టం -విచారణకు ఆదేశించిన రైల్వే, పోలీసు అధికారులు





**విశాఖపట్నం, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** విశాఖపట్టణం రైల్వే స్టేషన్‌లో పెను ప్రమాదమే తప్పింది. భారీ ఆస్తి నష్టమే తప్పితే ఎలాంటి ప్రాణ నష్టం జరుగలేదు. లేదంటే ఆదివారం విశాఖలో ఘోర సంఘటనకు విశాఖ రైల్వే స్టేషన్ వేదికయ్యేది. పోలీసులు, రైల్వే పోలీసులు అందించిన వివరాల మేరకు విశాఖ స్టేషన్‌లో ఆగివున్న ఎక్స్‌ప్రెస్ రైలులో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో మూడు ఏసీ బోగీలు దగ్ధమయ్యాయి. చత్తీస్‌గఢ్ నుంచి విశాఖపట్టణం చేరుకున్న కోర్బా ఎక్స్‌ప్రెస్ రైలు (18517) నాలుగో నంబర్ ప్లాట్‌ఫాంపై ఆగి ఉన్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ఘటన చోటుచేసుకున్నట్టు అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. బీ7 బోగీ పూర్తిగా దగ్ధం కాగా, బీ6, ఎం1 బోగీలు పాక్షికంగా ధ్వంసమయ్యాయి. ఘటన సమయంలో రైలులో ప్రయాణికులు ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. అగ్నిమాపక సిబ్బంది సకాలంలో స్పందించి మంటలు అదుపు చేశారు. రైల్వే స్టేషన్‌లోకి ఎవరినీ అనుమతించకుండా మిగతా 2లో

# జీవీఎంసీలో నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు

## జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్



**విశాఖపట్నం, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో విశాఖపట్నం స్థానిక సంస్థల నియోజకవర్గం యొక్క ఉపఎన్నిక నిర్వహణ కోసం భారత ఎన్నికల కమిషన్ తేది: 30.07.2024న షెడ్యూల్ను ప్రకటించినదని, సదరు షెడ్యూల్ ప్రకారం ఎన్నికల ప్రవర్తనా నియమావళి తేది: 30.07.2024 నుండి 06.09.2024 వరకు అమలులో ఉండునని కావున సదరు ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పూర్తి అయ్యేవరకు ప్రతి సోమవారం నిర్వహించనున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమం నేడు అనగా సోమవారం నుంచి వచ్చే నెల 6 వరకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోనూ, జోనల్ కార్యాలయాల నందు నిర్వహించబడదని ,కావున ఈ విషయమును ప్రజలు, అధికారులు గమనించవలసినదిగా జివిఎంసి కమిషనర్ పి.సంపత్ కుమార్ ఆదివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

# ప్రజాకవి వంగపండు పాటలు కలకాలం ఉంటాయి

## ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి



**విశాఖపట్నం, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** ప్రజాకవి, గాయకులు వంగపండు ప్రసాదరావు మరణించి నాలుగేళ్లయిన, వారి పాటలు కలకాలం ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి పోతాయని ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి అన్నారు. ప్రజాకవి వంగపండు నాలుగో వర్ధంతి కార్యక్రమం సముద్ర తీరంలో ఆదివారం ఉదయం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆర్కే బీచ్, పోలీస్ మెస్ వద్ద గల ఆయన విగ్రహానికి పలువురు ప్రముఖులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ మహాకవి శ్రీశ్రీ తర్వాత, ప్రజా సమస్యలపై పాటలు రాయడంలో వంగపండు దిట్ట అని కొనియాడారు. అందుచేతనే తమ ప్రభుత్వం వంగపండును గుర్తించి బీచ్ రోడ్ లో ఆయన విగ్రహం ఏర్పాటుకు కృషి చేసిందన్నారు. వైసీపీ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రజాకవి వంగపండు ప్రసాదరావు అని కొనియాడారు. వంగపండు ఉత్తరాంధ్ర వెనుకబాటు తనంపై కూడా పాటలు రాశారని గుర్తు చేశారు. ఆయన పాటలు వింటుంటే హృదయం చలించిపోతుందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో వంగపండు కుమార్తె ఉష, కుమారుడు విక్రమ్, వైసీపీ నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల సమస్యలు నేను పరిష్కరిస్తా!

-ప్రజా ఫిర్యాదులపై మీరు స్పందించండి -హార్బర్ పోలీసులతో సీపీ బాగ్చి




**విశాఖపట్నం, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** సమస్యలను ఫిర్యాదు చేసేందుకు వచ్చే వారితో ప్రశాంతంగా సామరస్య పూర్వకంగా వ్యవహరించాలని నగర పోలీసు కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి అన్నారు. ఆదివారం నగరంలో గల హార్బర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు. పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చిన ఫిర్యాదుదారులతో మాట్లాడుతూ స్టేషన్ నందు అధికారులు మరియు సిబ్బంది వారి పట్ల ప్రవర్తిస్తున్న తీరును స్వయముగా ఆరాతీశారు, వారి సమస్యలను తెలుసుకొని, పోలీస్ స్టేషన్ నుండి అవి పరిష్కరిస్తున్న తీరును పరిశీలించారు, అనంతరం స్టేషన్ మొత్తం నిశితంగా పరిశీలించిన ఆయన స్టేషన్ ఆనుకొని ఉన్న ఖాళీ ప్రాంతాలను వ్యర్థాలతో నింపకుండా, ఆయా ఖాళీ ప్రాంతాలను శుభ్రము చేయించి, మొక్కలు నాటాలని ఆదేశించారు, స్టేషన్ లోపల మొత్తం పరిశీలించి సిబ్బంది పనితీరును స్వయంగా పరిశీలించారు, స్టేషన్ తో పాటుగా మరుగుదొడ్లను ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచుకోవాలి అనీ ఆదేశించారు, ఎల్లవేళలా తగు సిబ్బంది అందుబాటులో ఉండాలనీ ఆదేశించారు, పెండింగ్ కేసులు తక్షణం పరిష్కరించాలని తెలిపారు, అన్ని రిజిస్టర్లు అప్డేట్ గా ఉండాలని ఆదేశించారు. సిబ్బందితో మాట్లాడుతూ వారికి సమస్యలు ఏమైనా ఉంటే తెలుపమని అడిగారు , సిబ్బంది తెలిపిన కొన్ని సమస్యలను తక్షణ పరిష్కారం కొరకు చర్యలు తీసుకున్నారు, అలాగే సిబ్బందికి కుటుంబ పరముగా, ఉద్యోగం పరముగా, ఇతర ఏ సమస్యలు ఉన్నా తాము ఇచ్చిన 7995095799 నెంబరుకు తెలియపరచమని తెలిపారు, అనంతరం స్టేషనుకు ఫిర్యాదులకు వచ్చే ఫిర్యాదుదారులతో స్పందిస్తున్న తీరు తెలుసుకొని ,ఫిర్యాదుదారులకు మర్యాద ఇస్తూ వారి సమస్యలను కూర్చోబెట్టి వినాలని, వాటిని పారదర్శకముగా విచారణ చేసి త్వరితగతిన పరిష్కారించాలని తెలిపారు, క్రైమ్ పోలీస్ స్టేషన్ అవరణలో గల సీజ్ చేయబడిన , వినియోగం లో లేని వాహనాలను పాడవకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు, స్టేషన్ లో పలు మిగతా 2లో

# కిక్కిరిసిన భైరవుడి సన్నిధి

-స్థలాభావంతో భక్తుల ఇక్కట్లు -భారీగా స్తంభించిన ట్రాఫిక్

-ఆషాఢ మాసం చివరి రోజు ఆదివారం అమావాస్య కావడంతో కిక్కిరిసిన భైరవుడి సన్నిధి





**విశాఖపట్నం, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** సింహాచలం దేవస్థానం ఉపాలయమైన భైరవుడు సన్నిధికి భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుండి భారీగా తరలివచ్చిన భక్తులతో భైరవుడు సన్నిధి పరిసరాలు కిక్కిరిసిపోయాయి. వందల సంఖ్యలో వాహనాల్లో వచ్చిన భక్తులు ఇష్టారాజ్యంగా పార్సింగ్ చేసి వెళ్లిపోవడంతో ట్రాఫిక్ కి తీవ్ర అంతరాయం ఏర్పడింది. పాత అడివివరం కూడలి. నుండి భైరవుడు సన్నిధికి వెళ్ళే శోంధ్యం రహదారిలో వాహనాలు భారీగా నిచిపోయాయి. సమాచారం తెలుసుకున్న వెంటనే దేవస్థానం అధికారు లు సంఘటనా స్థలానికి చేరుకుని పోలీసులకు సమాచారం అందించారు. ఏసీపీ నరసిం హమూర్తి, గోపాలప ట్నం పెందుర్తి పోలీసు అధికారులు, సిబ్బంది రంగంలోకి దిగి పరిస్థితిని చక్కదిద్దారు. భైరవుడు సన్నిధికి వెళ్ళే మార్గం చిన్నదిగా ఉండడంతో భక్తులు తమ వాహనాలను ప్రధాన రహదారికి ఇరువైపులా నిలిపివేయడం సమస్య తలెత్తింది. వైరవుడు దర్శనానికి కూడా భక్తులు నానా అవస్థలు పడాల్సివచ్చింది. బారికేడ్లను తీసుకుని భక్తులు దూసుకుపోయారు. తోపులాటను అదుపుచేయడానికి పోలీసులు, దేవస్థానం సిబ్బంది శ్రమించాల్సి వచ్చింది. భక్తుల రద్దీని అనుగుణంగా క్యూ లు లేకపోవడంతో ఒక్కసారిగా భక్తులంతా దర్శనానికి గుంపులుగా వచ్చిపడ్డారు. అటవీశాఖ మిగతా 2లో

# చీరలో అమ్మతనం..!

-భారత్ అంటే గుర్తుకువచ్చేది చీరకట్టు, సాంప్రదాయం

-హేండ్లూమ్ శారీ వాక్‌లో మంత్రి వంగలపూడి అనిత



**విశాఖపట్నం, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** భారతదేశం అంటే గుర్తుకు వచ్చేది చీరకట్టు, సాంప్రదాయమని హెూం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. ది స్పిరిట్ ఆఫ్ వైజాగ్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం బీచ్ రోడ్డులో హ్యాండ్లూమ్ సారీ వాక్ ను హెూం మంత్రి ప్రారంభించి, వాక్ లో పాల్గొన్నారు. పెద్ద ఎత్తున మహిళలు సారీవాక్ లో పాల్గొని సందడి చేశారు. చీరకట్టడం అనాదిగా వస్తున్న సాంప్రదాయమని,చీరలో అమ్మతనం, కమ్మతనం ఉంటుందన్నారు. చీర అంటే గుర్తుకు వచ్చేది అమ్మ అని, భావితరాలు ఈ సాంప్రదాయాన్ని కొనసాగించాలన్నారు. చేనేత కార్మికులు ఇప్పటికి చాలా ఇబ్బందులు పడుతున్నారని, చేనేత కార్మికులను ఆదుకుంటామన్నారు.చీర నేచేటప్పుడు వారి మిగతా 2లో

# గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు విలువైనవి

-ట్రైకార్ రుణాలు మంజూరుకు చర్యలు

-రాష్ట్ర గిరిజన, శిశు సంక్షేమ మంత్రి గుమ్మడి సంధ్యారాణి



**పార్వతీపురం, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు అత్యంత ప్రాధాన్యమైన వని అలనాటి మధుర స్మృతులు ఆచార వ్యవహారాలు ఎప్పటికీ శిరో దార్యం గా నిలుస్తాయని కల్మషం లేని ప్రేమైక జీవులు గిరిజనులని రాష్ట్ర గిరిజన శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి కితాబిచ్చారు. నిలచిపోయిన ట్రైకా రుణాలు మంజూరుకు తన వంతు కృషి చేస్తానని త్వరలోనే అమల్లోకి వచ్చే విధంగా చర్యలు ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో గైకొనబడతాయని ఆమె హామీ ఇచ్చారు. ఆదివారం ఉదయం సాలూరు పట్టణంలో ఆదివాసి దినోత్సవ సందర్భంగా ముందస్తు గిరిజన సాంప్రదాయ సంస్కృతి వ్యవహారాలపై గిరిజన సంఘాలు ఉత్సవాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో మిగతా 2లో

# అనకాపల్లి జిల్లా అభివృద్ధి ధ్యేయం




**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ అన్నారు ఆదివారం ఎంపీ రమేష్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో సీఎం రమేష్ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో అభివృద్ధి పెంచేందుకుగాను విశాఖ-విజయవాడ హైవేలో అనకాపల్లి నుంచి రాజమండ్రి వరకు ఆరు లైన్ల రహదారి మంజూరు అయిందని అన్నారు.తుని నుండి నర్సీపట్నం చోడవరం మాడుగుల మీదుగా కొత్తవలస వరకు రహదారి కొరకు కేంద్ర మంత్రి నితిన్ గాడ్కరి సర్వే కొరకు ఆదేశించినట్లు తెలిపారు. చోడవరం, మాడుగుల ప్రాంతాల్లో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు అనువైన స్థలాలను అధికారులు పరిశీలిస్తున్నట్లు అన్నారు.అనకాపల్లి రైల్వే స్టేషన్ను మోడ్రన్ రైల్వే స్టేషన్ గా అభివృద్ధి చేస్తున్నట్లు పలు అంశాలు మరియు అభివృద్ధి పై పార్లమెంట్లో చర్చించినట్లు తెలిపినట్లు తెలిపారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లో రోడ్ల విస్తరణ కొత్త గ్రీన్ ఫుల్ రోడ్లు కనెక్టివిటి రోడ్లు మీద పూర్తిగా దృష్టి సారించింది పార్లమెంట్లో రైల్వే మినిస్టర్ గారిని స్వయంగా కలవడం జరిగిందని అనకాపల్లి, ఎలమంచిలి,తుని రైల్వే స్టేషన్ లో హాల్ట్ గురించి వారిని కోరడం జరిగిందని ముఖ్యంగా పాయకరావుపేట నియోజకవర్గం పండే తమలపాకులు వివిధ రాష్ట్రాలకు ఎగుమతి తవ్వుతున్నాయని వారి అవసరాల నిమిత్తం కొన్ని దూర ప్రాంతం వెళ్లే రైలు స్థానికంగా ఆగేలా స్టాపులు కేంద్ర మంత్రి వారిని కోరగా సానుకూలంగా స్పందించారని అన్నారు.ముఖ్యంగా అనకాపల్లి రైల్వే స్టేషన్ గురించి పార్లమెంట్ లోనే అడగడం జరిగిందని దానికి బదులుగా మంత్రిగారు సమాధానం చెబుతూ అనకాపల్లి రైల్వే స్టేషన్ ని మోడరన్ రైల్వే స్టేషన్గా మారుస్తామని తెలిపారని అన్నారు. కేంద్ర మంత్రి నన్ను స్వయంగా పిలిచి జిల్లా పరిధిలో ఉన్నటువంటి రైల్వే స్టేషన్లో సదుపాయాల నిమిత్తం వివరాలు కోరగా నేను సొంతంగా ఒక కన్సల్టెన్సీ వారిని నియమించి ప్రణాళికలు సిద్ధం చేసి పూర్తి నివేదిక సిద్ధం చేసి అందజేస్తామని చెప్తామని అన్నారు.గత పర్యటనలో అనకాపల్లి జిల్లాకు విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చోడవరం మరియు మాడుగుల నియోజవర్గంలో మిగతా 2లో


**విలేకరులు కావలెను**

బడుగు, బలహీన వర్గాల ఐక్యతాగళాన్ని 'కలం'తో వినిపిస్తూ..

సంచలన దినపత్రికగా వెలుగొందుతున్న

నేటి దినపత్రిక **సూర్య** లో పనిచేసేందుకు విలేకరులు కావలెను.

ఉమ్మడి విశాఖ జిల్లాలో ఖాళీగా వున్న మండలాల్లో పనిచేసేందుకు

ఆసక్తి కలిగిన అభ్యర్ధులు కావలెను.

**ఖాళీగా వున్న మండలాలు ఇవి...**

**గాజువాక, ములగాడ, పెదగంట్యాడ, అగనంపూడి, లంకెలపాలెం, అచ్యుతాపురం, నక్కపల్లి, ఎస్ రాయవరం, మాకవరపాలెం, కొయ్యూరు, నాతవరం, చింతపల్లి**

ఆసక్తి కలిగిన అభ్యర్ధులు సంప్రదించాల్సిన నెంబర్లు:

7207720737, 7013546540, 9848238376

**సూర్య** డోర్ నెం. 50-109-4, ఈనాడు పాత కార్యాలయం గేటు ఎదుట రోడ్డు సీతమ్మధార, విశాఖపట్నం- 530013

# కిక్కిరిసిన భైరవుడి సన్నిధి

(మొదటి పేజీ తరువాయి)

సహకారం అత్యవసరం! భైరవుడు సన్నిధి అటవీశాఖ పరిధిలో ఉండడంతో దేవస్థానం అభివృద్ధికి అనేక ఆటంకాలు ఎదురవుతున్నాయి. భైరవుడు దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యాల కోసం దేవస్థానం చేస్తున్న ప్రయత్నాలకు అటవీశాఖ నుండి ఆశించిన సహకారం అందడంలేదు. ఇటీవలే లక్షల ఖర్చు చేసి కొన్ని ఏర్పాట్లు చేసినా అనుమతులు లేవని అటవీశాఖ కూల్చివేతకు. పాల్పడింది. దీంతో భక్తులకు ఇబ్బందులు తప్పడం లేదు. కనీసం రోడ్డు వేయడానికి కూడా అవకాశం లేకపోవడంతో దేవస్థానం అధికారులు భక్తుల ఆగ్రహానికి గురికావలసి వస్తోంది. అమావాస్య వచ్చిందంటే 20 నుండి 30 వేల మంది భక్తులు భైరవుడు దర్శనానికి వస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర మంత్రి పదవుల్లో ఉన్నవారు కూడా భైరవుడు దర్శనానికి వచ్చి వెళ్ళడమే తప్ప ఇక్కడున్న సమస్యను అర్థం చేసుకుని చిత్తశుద్ధి తో స్పందించిన సందర్భాలు లేవంటే అతిశయోక్తి కాదు. భక్తుల సంఖ్య భవిష్యత్తు లో మరింత పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో అటవీశాఖ స్పందించి దేవస్థానానికి, సహకరించాల్సిన అవవరం అనివార్యమైంది.

# చీరలో అమ్మతనం..!




(మొదటి పేజీ తరువాయి)

కష్టం ఎంతో ఉంటుంది. ఒక శారీ నేసేందుకు దాదాపుగా ఇరవై రోజులు పడుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో వారికి అన్ని పథకాలు అందిస్తామని, చేనేత కార్మికుల సంక్షేమానికి పాటుపడతాం" అని చెప్పారు. నిర్వాహకులకు మంత్రి అనిత ప్రత్యేక అభినందనలు తెలిపి, మహిళలకు జ్ఞాపికలు అందజేసారు. ది స్పిరిట్ ఆఫ్ వైజాగ్ సొసైటీ సభ్యులు దొరబాబు, డాక్టర్ సుధా పద్మ శ్రీ, వినయ్, శేఖర్, లలిత శ్రీనువాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఎల్‌పురం మరిడమ్మను, గొలుగొండలో నూకాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న స్పీకర్ అయ్యన్న



**గొలుగొండ, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ గెలుపొందిన సందర్భంగా గొలుగొండ మండలం ఏఎల్ పురం గ్రామంలో ఎక్స్ జెడ్పిటిసి చిటిక ల తారక వేణుగోపాల్ ఆధ్వర్యంలో మరిడమ్మ ఆలయం వద్ద అమ్మవారి ముక్కు తీర్చుకున్న కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు పాల్గొని అమ్మవారిని దర్శించు కున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అక్కడ నిర్వహించిన మెడికల్ క్యాంప్‌ను సందర్శించారు. గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. హాస్పిటల్ మైనర్ రిపేర్లు, కాంపౌండ్ వాల్ కావాలని డాక్టర్ గాయత్రి స్పీకర్ అయ్యన్నపాత్రుడుని కోరారు.

## చెక్కపై అద్భుతమైన ప్రతిభ

**నక్కపల్లి, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** స్నేహితులు దినోత్సవ సందర్భంగా సూక్ష్మ కళాకారుడు మండలం లోని చిన్న దొడ్డుగల్లు కు చెందిన దార్ల రవి ఒక గంట సమయం కేటాయించి స్నేహం కు విలువ ఇచ్చే విదంగా స్నేహితులు మధ్య ఉండే బంధం ఏ విధంగా ఉంటుంది అనేది ఈ చెక్కపై ఈ రూపాన్ని చిక్కి అందర్నీ అబ్బురపరిచారు.ఎలాంటి రూపాన్ని అయిన తనదైన శైలిలో చెక్కి పలువురు ప్రశంసలు అందుకోవడంలో రవి దిట్ట అని పలువురు అభివర్ణించారు.

## కొత్తూరు సిఐ ఆర్ వేణుగోపాల్‌కు (వీ ఆర్ )బదిలీ

**కొత్తూరు, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** కొత్తూరు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్ వేణుగోపాల్ ను విశాఖ డిఐజి కార్యాలయంలో వి ఆర్ కు బదిలీ చేస్తూ డి ఐ జి ఉత్తర్వులు జారీ చేశారు. డి ఐ జి కార్యాలయం లో వి ఆర్ లో ఉన్న చింతాడ ప్రసాదరావు ను కొత్తూరు సర్కిల్ కార్యాలయం సి ఐ గా నియమించినట్లు డి ఐ జి జారీ చేసిన బదిలీ ఉత్తర్వులలో పేర్కొన్నారు కొత్తూరు సి ఐ గా రెండు సంవత్సరాలుగా సేవలు అందించారు.ఆయన హయాం లో శాంతి భద్రతల పరిరక్షణ కృషి చేశారు. మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతికి వైసీపీ ప్రభుత్వంలో అంట కాగారన్న ఆరోపణలు, విమర్శలు ఉన్నాయి.మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి కి అనుకూలంగా వ్యవహ రించారన్న ఆరోపణలు మీద వి ఆర్ కు డి ఐ జి కార్యాలయానికి బదిలీ చేశారని ఊహగానాలు విన్పిస్తున్నాయి.

## ఎల్ కోటలో జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వ నమోదు



**లక్కవరపుకోట, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** మండలంలోని లక్కవరపుకోట గ్రామంలో ఆదివారం జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం నమోదు కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ ఆధ్వర్యములో జరిగింది. అలాగే రేగ గ్రామంలో కూడా సభ్యత్వ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది అని ఫిరోజ్ తెలిపారు జనసేన పార్టీ బలోపేతమే ముఖ్య ధ్యేయంగా క్రియాశీల సభ్యత్వనమో దు జరుగుతుంది అని ప్రజలకు మంచి పరిపాలన అందించే వుద్దేశ్యాముతో జనసేన పార్టీ అధినాయకులు పవన్ కళ్యాణ్ పనిచేస్తున్నారని అతని ఆశయాల కోసం జన సైనికులు ఆయన బాటలో నడుస్తున్నారని జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి అనేక మంది పార్టీ సభ్యత్వం తీసుకోవడానికి ముందుకు వస్తున్నారన్నారు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రావాడ నాయుడు, ఐతి రెడ్డి శివాజీ , వెన్ను రాజు, పులిబంటి సంతోష్ ,మల్లు రాజు, కృష్ణ, శివాజీ సూర్యనారాయణ ,రవి సంతోష్, రాజు, రవికుమార్ రాజు, గోపి, సత్యనారాయణ తదితర జన సైనికులు పాల్గొన్నారు.

# అనకాపల్లి జిల్లా అభివృద్ధి ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి)

సెజ్ లు ఏర్పాటు కొరకు దాదాపు 5000 ఎకరాల వరకు ప్రభుత్వ భూములు ఉండేల చూడాలి అని దానికి అనుగుణంగా స్థలాలు పరిశీలన జరుగుతుంది అని తెలిపారు. సెజ్ ఏర్పాటు జరిగితే విశాఖ చెన్నై కారిడార్ తో సమాంతరంగా ప్రాంతం అంతా అభివృద్ధి చెందుతుంది అని మరికొన్ని రోజుల్లో అనకాపల్లి వరకు పోలవరం నీళ్లు తీసుకువచ్చేలా ప్రణాళికల రూపొందించాలి అనే టెండర్లు పిలుపునకు సిద్ధం చేయాలని ఆదేశించామని అన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి కొరకు కేంద్రం నుండి గాని లేక వివిధ శాఖల ద్వారా నిధులు సమీకరించి వచ్చే రెండు మూడు ఏళ్లలో పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని. ఇప్పటికే దేశవ్యాప్తం గా ప్రముఖ పారిశ్రామికవేత్తలతో సంప్రదింపులు చేశానని. వారు ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు సుముఖంగా ఉన్నారని ముఖ్యంగా హైడ్రోజన్ గ్రీన్ అమోనియా పరిశ్రమలు తీసుకువచ్చేలా చర్చలు జరుపుతున్నామని పరిశ్రమలకు అనుకులామైన ప్రాంతం, దానికి తోడుగా ఎక్కువ మంది ఉపాధి పొందవచ్చు అని అన్నారు. చైనా దేశంలో ఒక ప్రాంతమంతా ఫర్నిచర్ హబ్ గా ఎలా అయితే ఉందో అదేవిధంగా అనకాపల్లి ప్రాంతంలో ఫర్నిచర్ జోన్ క్లస్టర్ ఏర్పాటు చేస్తే అనేకమంది యువతకు ఉద్యోగ అవకాశం కల్పించే అవకాశం ఉంటుందన్నారు.గత కొన్ని రోజులుగా వర్షాలు కారణంగా జిల్లాలో పలు రోడ్లు అద్వానంగా తయారయ్యాయని తక్షణమే రోడ్లు బాగు కొరకు డిజాస్టర్ మేనేజ్మెంట్ ద్వారా నిధులు కేటాయించడం జరుగుతుంది అని తెలిపారు. రోడ్లు అభివృద్ధి కొరకు గత ప్రభుత్వం న్యూ డెవలప్మెంట్ ద్వారా 4వేల కోట్లకు గాను వారు మొదటి విడతగా ప్రభుత్వానికి 400 కోట్ల రూపాయలు ఇస్తే కాంట్రాక్టర్లకు చెల్లించకుండా నిధులన్నీ దారి మళ్లించారు అన్నారు. గత నాలుగేళ్లు పనులు చేయకుండా ఉండటం వల్ల మరింత అద్వానంగా రోడ్లన్నీ తయారయ్యాయి అని అన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చంద్రబాబు గారు న్యూ డెవలప్మెంట్ వారితో రెన్యువల్ గురించి కోరగా సాధ్యాసాధ్యాలను పరిశీలించి అధికారులతో చర్చించి తెలియజేస్తామని అని న్యూ డెవలప్మెంట్ వారు తెలిపారాన్నారు. ప్రస్తుత రోడ్డు మరమ్మత్తుల నిమిత్తం, వర్షాలు కారణంగా వివిధ రోడ్లు అధ్వానంగా తయారైన నేపథ్యంలో డిజాస్టర్ మేనేజ్మెంట్ ద్వారా నిధులు కేటాయించాలని కలెక్టర్ గారికి అనుమతి ఇవ్వడం జరిగిందని అన్నారు. విశాఖపట్నం ఎయిర్పోర్ట్ నుండి అనకాపల్లికి నేరుగా రావడానికి ఆరు లైన్ల రహదారి ఏర్పాటు కొరకు దాదాపు 9 ఫ్లైఓవర్లు నిర్మించేలా నివేదిక తయారయిందని దాదాపు 1200 కోట్ల రూపాయలతో వచ్చే వారం రెండు వారలలోపు టెండర్లు పిలుపు కొరకు ఆలోచన చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో పలువురు బిజెపి నాయకులు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు విలువైనవి

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యఅతిథిగా పాల్గొని ఆమె గిరిజనులతో పాటు థింసా నృత్యాలను సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని గిరిజన ప్రధానికానికి ఉర్రూతలూగిచారు . ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గిరిజనులు ఆర్థికంగా సామాజికంగా అభ్యున్నతి సాధించాలన్నారు. స్వయం ఉపాధి పథకాల ఏర్పాటుకు త్వరలో ట్రైకార్ రుణాలు మంజూరుకు చర్యలు చేపడతామని చెప్పారు. అన్నా క్యాంటిన్లను ఏర్పాటు చేస్తున్నామని ఆమె అన్నారు. విద్య, వైద్యం, తాగు నీరు, సాగు నీరు, రహదారుల కల్పనను ప్రాధాన్యతను ఇస్తామని ఆమె చెప్పారు. గిరిజన గ్రామాలకు రహదారులు లేక గర్భిణీలను డోలిలలో తీసుకు వచ్చే పరిస్థితి ఉందని, అటువంటి పరిస్థితులు దాపురించకుండా అన్ని గ్రామాలకు కనీసం ఫీడర్ అంబులెన్సులు వెళ్ళే విధంగా వచ్చే ఆదివాసీ దినోత్సవం నాటికి రహదారులు నిర్మించుటకు చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. మక్కువ, సాలూరు, పాచిపెంట మండలాలకు 31 తాగునీటి పథకాలు రూ .3 కోట్లతో మంజూరు చేసామని, త్వరలో పనులు చేపడతామని ఆమె వివరించారు. మరో 70 గ్రామాలకు కూడా మంజూరు చేయనున్నట్లు తెలిపారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో సైతం ఆర్ ఓ ప్లాంట్లను పనిచేయించుటకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఆమె చెప్పారు. గిరిజనులు ప్రతి అంశంలో అందెవేసిన చేయిగా తయారు కావాలని పిలుపునిచ్చారు.

తెలివితేటలలో, ఆలోచనలలో ఎవరికీ తీసిపోమని, పట్టుదల శ్రమ ఉంటే సాధిస్తామని ప్రేరణ ఇచ్చారు. అనేక మంది గిరిజనులు ఉన్నత చదువులు, ఉద్యోగాలలో ఉన్నారని వారి స్ఫూర్తితో యువత ఆదర్శంగా తయారు కావాలని పిలుపునిచ్చారు. గిరిజనుల అభివృద్ధికి మంత్రిగా తన వంతు సహాయం చేస్తానని ఆమె చెప్పారు. కార్యక్రమంలో భాగంగా పెద్ద ఎత్తున జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో మంత్రి సైతం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్ టీ కమిషన్ ఛైర్మన్ డా. డివిజి శంకర రావు, గిరిజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ రైల్వే స్టేషన్‌లో కోర్బా ఏసీ బోగీ దగ్ధం



(మొదటి పేజీ తరువాయి)

జాగ్రత్తలు తీసుకున్నారు. అలాగే అప్పటికే స్టేషన్‌లో ఉన్న ప్రయాణీకులను సైతం బయటకు వెళ్లాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

**మెయింటెనెన్స్‌కు వెళ్లే ముందు..!**

విశాఖపట్నం స్టేషన్‌లో మెయింటెనెన్స్‌కి వెళ్లే మార్గంలో ఖాళీగా లాక్ చేయబడిన 3వ కోచ్ నుండి పొగను గుర్తించిన వెంటనే రైల్వే సిబ్బంది అప్రమత్తమయ్యారు. అధికారులకు సమాచారం అందించారు. ఈ రైలు కోర్బా నుంచి ఉదయం 06:30 గంటలకు విశాఖ స్టేషన్‌కు చేరుకుంది. ప్రయాణీకులందరూ కిందికి దిగేసిన తర్వాత శు భ్రపరిచేందుకు 09.40 గంటలకు స్టేషన్ నుండి కోచింగ్ కాంప్లెక్స్‌కు బయలుదేరే ముందు ఈ సంఘటన చోటు చేసుకుంది. అప్రమత్తమైన సిబ్బంది, క్యాటరింగ్ స్టాల్ మేనేజర్ పొగను గమనించారు. రైల్వే స్టేషన్ సిబ్బంది నుండి బందోబస్తుతో పాటు అగ్నిమాపక దళాన్ని ఆదేశించారు. వెంటనే అప్రమత్తమైన అగ్నిమాపక దళం గంట వ్యవధిలోనే మంటలను పూర్తిగా ఆర్పివేశారు. నీటి ఫిరంగితో మంటలను ఆర్పడానికి, ఖాళీ కోచ్ లాక్ చేయబడిన స్థితిలో ఉన్నందున డోర్ మరియు కిటికీ అద్దాలు పగలగొట్టవలసి వచ్చింది. అయితే మిగిలిన ప్లాట్‌ఫాంల నుంచి అన్ని రైళ్లు సమయానికి బయలుదేరాయి. ఈ సంఘటన ప్రభావం మిగిలిన రైళ్ల కార్యకలాపాలకు ఎలాంటి ఆటంకం కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. సంఘటనకు సంబంధించిన విచారణ, సమస్యలను సరిదిద్దడానికి కోచ్‌ను మెయింటెనెన్స్ డిపోకు తరలించారు. అన్ని రైళ్లు నిర్ణీత సమయాల్లో నడుస్తున్నాయి. వాల్టెయిర్ డీఆర్ఎం సౌరభ్ ప్రసాద్, విశాఖపట్నం పోలీస్ కమిషనర్ శంక బ్రతా బాగ్చి, ఏడీఆర్ఎం ఆపరేషన్స్ మనోజ్ కుమార్ సాహూ, ఏడీఆర్ఎం ఇన్‌ఫ్రా సుధీర్ కుమార్ గుప్తా, జాయింట్ కలెక్టర్, జిల్లా అగ్నిమాపక అధికారి మరియు రైల్వే అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారుఅలాగే ఈ ఘటనపై విచారణకు ఆదేశించారు. ఈస్ట్ కోస్ట్ రైల్వే హెడ్ క్వార్టర్స్, ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ, లక్నో నుండి నిపుణుల బృందాలు మరియు రాష్ట్ర ఫోరెన్సిక్స్ బృందాన్ని విచారణలో సహాయం చేయడానికి రప్పిస్తున్నారు.

**బోగీల దగ్ధంపై సమగ్ర దర్యాప్తునకు సీపీఎం డిమాండ్:**

విశాఖ రైల్వే స్టేషన్ లో భారీ అగ్నిప్రమాదం జరిగిన ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని సిపిఎం విశాఖ జిల్లా కమిటీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోంది. ఈ మేరకు సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం. జగ్గునాయుడు ఆదివారం ప్రకటన విడుదల చేశారు. విశాఖ రైల్వే



స్టేషన్ లో కోర్బా- విశాఖ ఎక్స్ ప్రెస్ కు భారీ అగ్నిప్రమాదం జరగడం, బి 6, బి7 ఎం1 బోగీలు అగ్నికి పూర్తిగా ఆహుతి కావడం అత్యంత ఆందోళనకరంగా పేర్కొన్నారు. ఆ సమయములో ప్రయాణీకులు లేకపోవడంతో విపత్తు తప్పిందన్నారు. బోగీలు దగ్ధం కావడానికి గల కారణాలు, పూర్తిగా దగ్ధం అయ్యేవరకు ప్రమాదాన్ని నివారించలేని కారణాలపై సమగ్రంగా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అగ్ని ప్రమాదం సంభవించిన వెంటనే దానిని నిలువరించే రక్షణ వ్యవస్థ విశాఖపట్నం రైల్వే స్టేషన్ లో లేదా? అనే ఆందోళన తలెత్తుతోందన్నారు. రైల్వే ఆస్తులు, ప్రయాణీకుల రక్షణకు, ప్రమాదాల నివారణకు బడ్జెట్లో పెద్ద ఎత్తున నిధులు కేటాయించినట్లు కేంద్ర రైల్వే శాఖా మంత్రి ప్రకటించారని, అయినా ఈ కాలంలో తరచూ రైలు ప్రమాదాలు జరగడం, ప్రాణ ,ఆస్తి నష్టం జరగడం పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రైల్వే మంత్రి ప్రకటనకు, ప్రమాదాల పెరుగుదలకు పొంతన లేదన్నారు. గతంలో రైలు ప్రమాదాలు జరిగి ప్రాణ ఆస్తి నష్టం సంభవించినప్పుడు నైతిక బాధ్యత వహిస్తూ రైల్వే శాఖా మంత్రులు తమ పదవులకు రాజీనామాలు చేసిన సందర్భాలు దేశంలో అనేకం ఉన్నాయని, కానీ కేంద్రంలో బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ప్రమాదాలు, ప్రాణ, ఆస్తి నష్టం తీవ్రంగా జరుగుతున్నా రైల్వే శాఖా మంత్రి కనీస బాధ్యత వహించడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రమాదాలు నివారణకు కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ పటిష్ట చర్యలు చేపట్టాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. 10 గంటలకు చేరుకుని గంట వ్యవధిలో మంటలను పూర్తిగా ఆర్పివేశారు. నీటి ఫిరంగితో మంటలను ఆర్పడానికి, ఖాళీ కోచ్ లాక్ చేయబడిన స్థితిలో ఉన్నందున డోర్ మరియు కిటికీ అద్దాలు పగలగొట్టవలసి వచ్చింది. అన్ని రైళ్లు సమయానికి విశాఖపట్నం నుండి బయలుదేరాయి మరియు రైళ్ల కార్యకలాపాలకు ఎటువంటి ప్రభావం లేదు. విచారణ మరియు సరిదిద్దడానికి కోచ్‌ను మెయింటెనెన్స్ డిపోకు తరలించారు. అన్ని రైళ్లు నిర్ణీత సమయాల్లో నడుస్తున్నాయి. వాల్టెయిర్ శ్రీ సౌరభ్ ప్రసాద్, విశాఖపట్నం పోలీస్ కమిషనర్ శంక బ్రతా బాగ్చి, ఆపరేషన్స్ శ్రీ మనోజ్ కుమార్ సాహూ, (ఇన్‌ఫ్రా) శ్రీ సుధీర్ కుమార్ గుప్తా, జాయింట్ కలెక్టర్, జిల్లా అగ్నిమాపక అధికారి మరియు రైల్వే అధికారులు స్టేషన్‌కు హాజరయ్యారు. ఘటనపై విచారణకు ఆదేశించారు. ఈస్ట్ కోస్ట్ రైల్వే హెడ్ క్వార్టర్స్, ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ మరియు లక్నో నుండి నిపుణుల బృందాలు మరియు రాష్ట్ర ఫోరెన్సిక్స్ బృందాన్ని విచారణలో సహాయం చేయడానికి పిలిచారు.

## ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు



**తెర్లాం, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** ప్రపంచ స్నేహితుల దినోత్సవం సందర్భంగా మండలంలో పలుచోట్ల వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఎక్కడెక్కడో చదువు ఉద్యోగరీత్యా ఉన్న వారితో పాటు పలు కుటుంబాలలో ఉన్న పురుషులు స్త్రీలు వారి మైత్రిని జ్ఞాపకం చేసుకుంటూ శు భాకాంక్షలు అందజేసుకోవడం ఆనందదాయకం. ముఖ్యంగా యువతీ యువకు లు మహిళలు అత్యధికంగా వారి స్నేహాన్ని గుర్తు చేసుకుంటూ ఈరోజు వారు ఎంతో ఆనందాన్ని జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ సంతోషాన్ని వ్యక్తం చేసుకు న్నారు. పిల్లల్లో కూడా వారి స్నేహ భావాన్ని ప్రదర్శించుకొని వారి మనసులను ఆత్మీయ పలకరింపులతో పులకరింత లు చేసుకున్నారు .అధికారులు అనధి కారులు అనేక వ్యక్తులు తమ స్నేహితుడా అంటూ ఫోన్లో పలకరింపులు వీడియో కాల్ ద్వారా తమ స్నేహాన్ని మరింత గుర్తు చేసుకుని ఆనందాన్ని పంచుకున్నారు.

## కృష్ణ దేవి పేటలో రేపు పశు వైద్య శిబిరం

### వెటర్నరీ వైద్యాధికారి శిరీష



**గొలుగొండ, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** మండలంలో కృష్ణ దేవి పేట గ్రామం శివాలయం ఆలయం వద్ద సోమవారం ఉచిత పసు వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు కృష్ణదేవపేట వెటర్నరీ వైద్యాధికారి శిరీష ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పశు వైద్య శిబిరంలో పశువులకు వివిధ రకాల వ్యాధులకు మందులు కూడా పంపిణీ చేయును జరుగుతుందని ఆమె తెలియజేశారు. అలాగే పెంపుడు జంతువులు కూడా వైద్యం చేయబడుతుందని ఈ సందర్భంగా డాక్టర్ శిరీష తెలియజేశారు ఈ అవకాశాన్ని సమీప గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె ఈ సందర్భంగా కోరారు.

# పోలీసుల సమస్యలు నేను పరిష్కరిస్తా!

(మొదటి పేజీ తరువాయి)

విభాగాలలో పనిచేస్తున్న అధికారులు మరియు సిబ్బందితో వారి విధి విధానాలు నిర్వహిస్తున్న తీరు పరిశీలించి పలు సూచనలు చేశారు. పోర్టు పరిసరప్రాంతాలు ఎక్కువగా ఉన్న స్టేషన్ పరిధిలో యెటువంటి దొంగతనాలు, అసాంఘిక చర్యలూ జరగకుండా క్రైమ్ పోలీసులు పోలీసింగ్ చేయాలనీ, సీసీటీవీ కెమెరాలు మరిన్ని వినియోగించు విధముగా చర్యలు తీసుకోవాలని తెలిపారు, రౌడీ షీటర్స్, సస్పెక్ట్ షీటర్స్ యొక్క ప్రతి కదలిక ఎల్లవేళలా పరిశీలించాలనీ, గంజాయి రవాణాదారులను అరెస్టు చేయాలనీ, స్టేషన్ల పరిధిలో ఒక్క గంజాయి పెడ్లర్ కూడా ఉండరాదని స్పష్టమైన అదేశాలు జారీ చేశారు, విధులలో ఎటువంటి అధికార దుర్వినియోగానికి పాల్పడినా కఠిన చర్యలు తీసుకోబడతాయనీ కావునా ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు.

## మా భూమిలో ఆక్రమణలు తొలగించడం మా భాధ్యత

### -కోర్టు ఆదేశాలు ఉన్నా నిర్మాణం చేసేసారు

### -తప్పని పరిస్థితుల్లో అక్రమ భవనాన్ని తొలగించక తప్పలేదు




**అనకాపల్లి, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా కశింకోట మండలం కేంద్రంలోని జగనన్న కాలనీ సమీపంలోని సర్వే నంబర్ 83 లో సుమారు 74 సెంట్ల భూమి మా తల్లిదండ్రుల నుంచి వీలునామా ద్వారా నాకు సంక్రమించిందని వారసురాలు వేగి కొండమ్మ అన్నారు. ఆదివారం సాయంత్రం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వారసత్వంగా నాకు ఈ భూమి వచ్చిందని, మా అమ్మ బుద్ధ కన్నమ్మ వీలునామా రాస్తూ మా అక్కచెల్లెమ్మల కష్టనష్టాలు చూడాలని తల్లిదండ్రులు లేకపోయినా పుట్టినింటి అనవాయితీలు నేను చూసుకుంటానని నమ్మకంతో నా పేరున వీలునామ రాశారని, నాటి నుంచి అక్కడ పాకలు వేసుకొని పశువులను మేపుకుంటూ జీవనం సాగిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం హయాంలో స్థానిక వైసిపి నాయకులు అడ్డగోలుగా మా జీరాయితి భూమిని ప్రభుత్వ భూమిగా రికార్డులు మార్ఫింగ్ చేసి మాకు అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై మేము కోర్టును ఆశ్రయించగా ఇంటరిమ్ ఆర్డర్ వేసారని, ఇప్పటికీ కోర్టు పరిధిలోని కేసు ఉండగా సదరు స్థలంలోకి ప్రవేశించి నిర్మాణం చేస్తే మేమెలా సహించగలమని ఆవేదన వ్యక్తం చేశారు. అందువలనే యంత్రాల సహాయంతో అక్రమ నిర్మాణం తొలగించామని, అనుమతులు లేకుండా నిర్మాణం చేస్తే ఎలా అని అందుకే తప్పని పరిస్థితుల్లో అక్రమ నిర్మాణం తొలగించమని బాధిత కుటుంబ సభ్యులు వేగి నూకరత్నం, ఆళ్ల దిలీప్, పొలిమేర శ్రీను ఈ సందర్భంగా వివరించారు.

## వర్గీకరణ చట్టాన్ని తాత్సారం లేకుండా అమలు చేయాలి

### ఏయూలో దళిత బహుజన సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్ము వీర్రాజు డిమాండ్



**విశాఖపట్నం, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** ఎస్సీ వర్గీకరణను తాత్సారం చేయకుండా అన్ని ప్రభుత్వ శాఖల్లోనూ వెంటనే అమలు చేయాలని దళిత బహుజన సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్ము వీర్రాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఏయూలోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు సుప్రీం కోర్టు జై కొట్టడంతో ఇన్నేళ్లు తీవ్ర నిరాశతో ఉన్న ఎస్సీ ఉపకులాలకు సాంత్వన చేకూరిందన్నారు. ఇప్పటికే దాదాపు 30 ఏళ్లు ఆయా వర్గాలు వెనుకబడి తీవ్ర ఇబ్బందులతో ఉన్న వారికి త్వరిత గతిన రిజర్వేషన్ ఫలాలు అందించేందుకు ప్రభుత్వాలు కంకణం కట్టుకోవాలని పిలుపునిచ్చారు. ఇకపై వచ్చే ప్రతీ నోటిఫికేషన్‌లోనూ ఎస్సీ ఉపకులాలకు న్యాయం జరిగేలా ఈ చట్టాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణా ప్రభుత్వం ఈ చట్టాన్ని దేశంలోనే అత్యంత వేగంగా అమలు చేసేలా శాసన సభలో తీర్మానం చేయడం శుభ పరిణామమన్నారు. అందుకు ధీటుగా ఏపీలోనూ సీఎం చంద్రబాబు తెలంగాణా కన్నా ముందుగానే ఈ చట్టాన్ని అమలు చేయాలని కోరారు. దేశంలో మరెక్కడా లేని విధంగా ఎస్సీ రిజర్వేషన్ ఫలాలను ఎస్సీ ఉపకులాలకు అందించిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందని గుర్తు చేశారు. ఆయన హయాంలోనే రిజర్వేషన్ ఫలాలు ఉపకులాలకు సమ న్యాయం ద్వారా అందించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏయూ ప్రొఫెసర్ అబ్బులు, ప్రొఫెసర్ చిట్టి బాబు, ప్రొఫెసర్ మధుసూదన్, ఏయూ ప్రతినిధులు ఇ.బిక్షలయ్య, డా.ముసుగు ప్రసాద్, ఎస్.వెంకట్, కె.వెంకటేశ్వర్లు.. పిఆర్ఆర్.ప్రకాష్... ఎ.శామ్యూల్ జాన్, సురేంద్ర, వై.శ్రీను, కె.వెంకటరావు, బంగారి, చి.అప్పల్ రాజు..రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 7న కాపు ముఖ్య నేతల సమావేశం

### -ఉమ్మడి విశాఖ జిల్లా ముఖ్య కాపు నాయకుల ఆత్మీయ కలయిక -రాజకీయ ప్రాధాన్యం కోసం, కాపులను ఏక తాటిపైకి తెస్తాం -కాపు సేన రాష్ట్ర అధ్యక్షులు బి.ఎన్.మూర్తి పిలుపు



**విశాఖపట్నం, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** ఈ నెల 7వ తేదీన పెద్ద ఎత్తున ఉమ్మడి విశాఖ జిల్లా కాపు నాయకులకు ఆత్మీయ కలయిక కార్యక్రమం నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కాపు సేన రాష్ట్ర అధ్యక్షులు బి.ఎన్ మూర్తి ఒక ప్రకటనలో వెల్లడించారు. రాజకీయ ప్రాధాన్యం కోసం కాపులను ఏక తాటిపైకి తీసుకురావడానికి పార్టీలకు చెందిన కాపు జాతికి చెందిన ముఖ్య నాయకులతో విశాఖలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. జనాభా పరంగా కాపులు అధిక సంఖ్యలో ఉన్నా, దామాషా పద్ధతిలో న్యాయం జరగడం లేదన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో గల కాపు నాయకులు, కాపు ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు అందరూ కలిసి ఒకే వేదికపై ఆత్మీయ కలయిక నిర్వహిస్తున్నామని, అలాగే ఈ కార్యక్రమంలో ఆత్మీయ సత్కార కార్యక్రమం కూడా నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ఉత్తరాంధ్రలో గల కాపు ముఖ్య నాయకులు, కాపు ప్రజాప్రతినిధులు, అన్ని కాపు సంఘ నాయకులు పార్టీలకతీతంగా పాల్గొని జయప్రదం చేయాలని బి.ఎన్ మూర్తి కోరారు. కాపుల ఐక్యతను చాటుకునేందుకు ఇదొక మంచి వేదికని తెలిపారు. కాపుల సామాజిక వర్గ ప్రజలు అభివృద్ధి అనే అంశంపై కాపు ప్రజా ప్రతినిధులు, మాజీలు, వివిధ హోదాల్లో ఉన్న కాపు నాయకుల అభిప్రాయాలు తీసుకుని భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని కాపుసేన రాష్ట్ర అధ్యక్షులు బి. ఎన్ మూర్తి ఓ ప్రకటనలో తెలిపారు.

# ప్రకృతి సేద్యంతో ఆరోగ్యం

## డిఆర్‌డిఏ పిడి సత్యనారాయణ



పార్వతిపురం రూరల్, ఆగస్టు 4, మేజర్‌న్యూస్: రైతులు వారి వారి ఇంటి ఆవరణలో గల ఖాళీ స్థలాల్లో ప్రకృతి సేద్యం చేయడం మూలంగా రసాయనాలు లేని పంటలు పండించే ఆరోగ్యాన్ని పొందవచ్చని డీఆర్డీఏ పీడీ వై సత్యమనాయుడు అన్నారు. మండలంలో ని డోకిసేల క్లస్టర్ పరిధిలో ప్రకృతి సేద్యం చేస్తున్న రైతులపై మాట్లాడారు. ఆరోగ్యం మరియు పోషణ లో భాగంగా ప్రతి ఒక్కరూ ప్రకృతి సేద్యం చేసి ఆకు కూరలు ,కూరగాయలను తో పాటు పండ్ల మొక్కలను పెంచుకోవాలని ఇందుకోసం ప్రభుత్వం కూడా సహాయ సహకారాలు అందిస్తుంది అన్నారు. అధికంగా పెరటి కూరగాయలు పెంపకానికి రాయితీ కూడా ఇస్తున్నారని తెలిపారు. రసాయనాలు లేకుండా కూరగాయల పండించడం మూలంగా ఆరోగ్యం లభిస్తుందని ,అలాగే బహిరంగ మార్కెట్లో కూడా వీటికి ఎంతో గిరాకీ ఉందని తెలిపారు.

## పార్లమెంట్ సమావేశాల్లో చర్చించాల్సిన అంశాలపై అశోక్ గజపతి రాజుతో ప్రస్తావించిన ఎంపీ కలిశెట్టి



విజయనగరం, ఆగస్టు 4, మేజర్‌న్యూస్: విజయనగరం పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలు, జరగాల్సిన అభివృద్ధి కార్యక్రమాల గూర్చి పార్లమెంట్ సమావేశాల్లో చర్చించే విషయమై..తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, కేంద్ర మాజీ మంత్రివర్యులు లిశ్రీ పూసపాటి అశోక్ గజపతి రాజులితో విజయనగరం ఎంపీ లిశ్రీ కలిశెట్టి అప్పలనాయుడు ఆదివారం ప్రస్తావించారు. ఇదే రోజున విజయనగరంలోని బంగ్లాలో ఎంపీ లిఅప్పలనాయుడు, అశోక్ గజపతిరాజుతో సమావేశమై, పలు అంశాలపై చర్చించారు. ఉత్తరాంధ్ర ప్రాంతం, విజయనగరం పార్లమెంట్ నియోజకవర్గం పరిధికి సంబంధించి ఇప్పటివరకు జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో చర్చించిన సమస్యలు..చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై.. ఫాలోఅప్ చేసేందుకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని లిఅప్పలనాయుడుకి సూచించారు.

## ఆంధ్రా క్రికెట్ అసోయేషన్ త్రీమెన్ కమిటీలో మాజీ మంత్రి వర్యులు శ్రీ సుజయ్ కృష్ణ రంగారావు



విజయనగరం, ఆగస్టు 4, మేజర్‌న్యూస్: విజయవాడలో ఓ ప్రైవేట్ హొటల్లో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ జనరల్ బాడి ప్రత్యేక సమావేశం జరిగింది. ప్రస్తుత అధ్యక్ష శరత్ చంద్రారెడ్డి, కార్యదర్శి గోపినాథ్ తో పాటు ఇతర సభ్యులు రాజీనామాలు సమర్పించారు. వెంటనే త్రీ మెన్ కమీటీనీ అసోసియేషన్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాజీ మంత్రి వర్యులు శ్రీ సుజయ్ కృష్ణ రంగారావు ఈ కమిటీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. విజయనగరం జిల్లాకు చెందిన మాజీ మంత్రి వర్యులు సుజయ్ తో పాటు అనంతపురానికి చెందిన మాంచవ్ , గుంటూరుకి చెందిన మురళీ కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఎన్నికలు జరిగేంత వరకు త్రీమెన్ కమిటీ ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ నిర్వహణ బాధ్యతలు కొనసాగిస్తుంది.

## మంత్రి సంధ్యా రాణి దృష్టికి

# రొంపల్లి గ్రామ సమస్యలు



రామభద్రపురం, ఆగస్టు 4, మేజర్‌న్యూస్: రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి రామభద్రపురం మండలం రొంపల్లి గ్రామం పంచాయతీ ఎంపీటీసీ బావిరెడ్డి శంకర్రావు రొంపిల్లి గ్రామం పంచాయతీలో ఉన్న సమస్యలను మంత్రివర్యులకు విన్నవించుకున్నారు శివరాంపురం గ్రామం నుండి రొంపిల్లి కి వెళ్లే బ్రిడ్జి పనులు అసంపూర్ణంగా నిలిచిపోయాయని వర్షాకాలంలో ఆ చుట్టుపక్క గ్రామాలు చాలా ఇబ్బందులు గురువుతున్నారని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు బొబ్బిలి నుండి ఆర్టీసీ బస్సు రొంపిల్లి గ్రామానికి వేయాలని కోరారు జోగేంద్ర వలస గ్రామాలకు చెందినగిరిజన లకు పట్టాలు ఇవ్వాలని రొంపిల్లి గ్రామపంచాయతీ ప్రధాన సమస్యలను తీసుకొచ్చారు ఈ సమస్యలపై జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాట్లాడి మీ సమస్యలు పరిష్కరిస్తారని హామీ హామీ ఇచ్చారు మంత్రి కలిసిన వారిలో సామురోతిరామారావు తడ్డిఅది నారాయణ అప్పరావు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కల తోనే మానవ మనుగడ

## డాన్ టు డస్క్ ప్రోగ్రాంలో పాల్గొన్న లైన్స్ ప్రతినిధులు



నరసన్నపేట, ఆగస్టు 4, మేజర్‌న్యూస్: నరసన్నపేట లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాన్ టు డెస్క్ ప్రోగ్రాంలో భాగంగా లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎస్. వి. బి. ఎస్. ఎస్. ప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్ అండ్ బి బంగ్లా వద్ద మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. పర్యావరణ హితం కోసం ప్రతి ఒక్కరూ మొక్కల పెంపకాన్ని బాధ్యతగా నిర్వహించాలని, మొక్కలు మానవుని మనుగడకు అత్యంత అవసరమైనవని మొక్కలు లేకపోతే ఏ జీవి బ్రతకలేదని అన్ని జీవులకు ప్రాణవాయువును అందించే చెట్లను ప్రతి ఒక్కరూ సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట మిలీనియం లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ రమణ సాహూ, ఆర్. సి రంగనాథ్, జడ్. సి శోభారాణి సెక్రెటరీ సాయిరాం, ట్రెజరర్ బుజ్జి, సదాశివుని కృష్ణ, బాలగంగాధర్ ఫకీర్, రమేష్, సాయి శర్మ, రామకృష్ణ, భార్గవ్ రంగ ప్రసాద్, కమలాకర్ నాగరాజు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# పాలనలో మహిళల పాత్ర కీలకం: ఎమ్మెల్యే

పార్వతిపురం రూరల్, ఆగస్టు 4, మేజర్‌న్యూస్: స్థానిక సంస్థల పాలనలో మహిళ పాత్ర ఎంతో కీలకమని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. పట్టణంలోని సాయి ప్యాలస్ లో ఆదివారం నియోజకవర్గంలోని మహిళతో ఎమ్మెల్యే సతీమణి అనూష ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర మాట్లాడుతూ పాలనలో పేరు మహిళాది పెత్తనం పురుషులు ది గా చాలా చోట్ల ఉందని దానిలో మార్పు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. సంతకాలు పెట్టడానికి పరిమితం కాకుండా పాలనలోనూ సమస్యల పరిష్కారాల్లో ప్రత్యేక దృష్టి సారించాలని పిలుపునిచ్చారు.మహిళలు ప్రత్యేక శ్రద్ధ చూపే ప్రజల మన్ననలు అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు వివరించారు, అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు పరిపాలనలోనూ తమదైన ముద్ర వేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తన గెలుపు వెనక తన సతీమణి కృషి ఆలోచన ఎంతో ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ చంద్ర గుర్తు చేసుకున్నారు. అనంతరం అనూష మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం విజయంలో



మహిళ పాత్ర కీలకమని అన్నారు. ప్రతి విషయంలోనూ తన వెన్నంటే ఉంటూ విజయ చంద్ర గెలుపునకు మహిళలు అందించిన సహకారం మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని మహిళలు పాల్గొన్నారు

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవు

## -విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

## -బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన వారిపై 171 కేసులు నమోదు



విజయనగరం క్రైమ్, ఆగస్టు 4, మేజర్‌న్యూస్: విజయనగరం జిల్లాలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందల్, ఆగస్టు 4న మందుబాబులను హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, న్యూసెన్సు చేస్తూ, ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై దాడులు చేయాలని, వారిపై కేసులు నమోదు చేయాలని జిల్లా ఎస్పీగారు ఇచ్చిన స్పష్టమైన ఆదేశాలతో పోలీసు యంత్రాంగం జిల్లా వ్యాప్తంగా ఆగస్టు 3న దాడులు నిర్వహించింది. ఇందులో భాగంగా లే-అవుట్లు, శివారు ప్రాంతాల్లోను, బహిరంగంగా మద్యం సేవించిన వారిపై పోలీసు అధికారులు, సిబ్బంది దాడులు నిర్వహించి, ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్న 171మంది మందుబాబులపై కేసులు నమోదు చేసారు. అదే విధంగా జిల్లా వ్యాప్తంగా ముందుగా గుర్తించిన ప్రాంతాల్లో డైనమిక్ వాహన తనిఖీలను కొనసాగించి, ఇసుకను అక్రమంగా తరలిస్తున్న వారిపై ఒక కేసు, మద్యం తరలిస్తున్న వారిపై 2 కేసులు, పశువుల అక్రమ రవాణకు పాల్పడుతున్న వారిపై 2 కేసులు నమోదు చేసారు. పశువులను అక్రమంగా తరలిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు చేసి, 22 పశువులను, 2 వ్యానులను సీజ్ చేసామని జిల్లా ఎస్పీ తెలిపారు. మద్యంను అక్రమంగా తరలిస్తున్న మరో ఇద్దరిని అరెస్టు చేసి, వారి వద్ద నుండి 43 మద్యం బాటిళ్ళను సీజ్ చేసామన్నారు. అంతేకాకుండా, పేకాట ఆడుతున్న వారిపై దాడులు నిర్వహించి, వారిపై కేసు నమోదు చేసారు. జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీలు, డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టిన పోలీసు అధికారులు మద్యం సేవించి వాహనాలను నడిపిన వారిపై 15 కేసులు, ఎం.వి.నిబంధనలు ఉల్లంఘించిన 366 మంది వాహనదారులకు రూ.87,660/-లను ఈ-చలానాలను విధించినట్లుగా జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందల్ తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలి

## -ఉన్నత పాఠశాలలో సైన్స్ ల్యాబ్ ఏర్పాటు చేయాలి

## -ఏపీ జీవశాస్త్ర ఉపాధ్యాయ ఫోరం విజ్ఞప్తి

నరసన్నపేట, ఆగస్టు 4, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ జీవశాస్త్ర ఉపాధ్యాయ ఫోరం ప్రాంతీయ సమావేశం నరసన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో జిల్లా అధ్యక్షులు పుట్టా ఉదయ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉదయ్ కుమార్ మాట్లాడుతూ జీవశాస్త్ర ఉపాధ్యాయులకు ఓరియంటేషన్ (శిక్షణ)కు జిల్లా విద్యాశాఖ అధికారి చర్యలు చేపట్టాలని కోరారు. సమావేశంలో ఏపీ బిఎస్ టిఎఫ్ రాష్ట్ర నాయకులు %డ% జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ మాట్లాడుతూ జీవ శాస్త్ర పాఠ్యపుస్తకాలను మరింత విస్తృత సమాచారంతో రూపొందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని ,శాస్త్రీయ ఆలోచన పెంచేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరారు. పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి గోవిందరావు మాట్లాడుతూ స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో జీవశాస్త్ర ఉపాధ్యాయ ఫోరంను విస్తృత పర్చాలని కోరారు. జిల్లాలో ఉండే జీవ శాస్త్ర ఉపాధ్యాయులు టెక్నాలజీని వినియోగించుకొని బోధన చేయాలని కోరారు.సమావేశంలో ఫోరం జిల్లా కోశాధికారి వి త్రివిక్రమ్ రావు



మాట్లాడుతూ ఫోరం సమావేశాలకు, కార్యక్రమాలకు ఎక్కువమంది సభ్యులు హాజరు అయ్యి ఫోరం సమాచారం వినియోగించుకొని బోధన చేయాలని కోరారు. జీవశాస్త్ర ఉపాధ్యాయ ఫోరం నాయకులు టి లోకేశ్వర్ రావు మాట్లాడుతూ మూఢ నమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నరసన్నపేట, పోలాకి,జలుమూరు జీవ శాస్త్ర ఉపాధ్యాయులు దంత లక్ష్మణరావు, వాన సింహాచలం, పరపతి వసంతరావు,బి శ్రీనివాస్ రావు చర్చల్లో పాల్గొంటూ జీవశాస్త్ర ఉపాధ్యాయ ఫోరం అభివృద్ధి కోసం సూచనలు చేశారు. జీవశాస్త్ర ఉపాధ్యాయ ఫోరం నరసన్నపేట మండలా నికి దంత లక్ష్మణ రావు ,పోలాకి మండలానికి పి వసంత రావు, జలుమూరు మండలము నకు వాన సింహాచలం బాధ్యత వహించాలని సమావేశం నిర్ణయించారు.

# 9న ఆదివాసీ దినోత్సవం జరుపుకుందాం

అరకులోయ, ఆగస్టు 4, మేజర్‌న్యూస్: ఈ నెల 9వ తేదీ శుక్రవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుందామని ఆదివాసీ పరిరక్షణ సమితి (ఏపీఎస్) వ్యవస్థాపకుడు చట్టు.మోహన్ అన్నారు. స్థానిక వికాస్ రిసార్ట్ లో ఆయన విలేకరులతో ఆదివారం మాట్లాడుతూ ఆదివాసీ దినోత్సవాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేద్దామన్నారు. ఆదివాసీ దినోత్సవ వేడుకల నిర్వహణపై గిరిజనులతో సుదీర్ఘంగా చర్చించి ముందుకు వెళ్తామని ఆయన చెప్పారు. ఆదివాసుల ఆచార, వ్యవహారాలు, సంస్కృతి, సాంప్రదాయాలను బాహ్య ప్రపంచానికి చాటి చెప్పే రీతిలో వేడుకలు నిర్వహించాలని నిర్ణయం తీసుకోనున్నమన్నారు. గిరిజనులు సమన్వయంతో వేడుకలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలలో ప్రజాసంఘాల నాయకులు, గిరిజన ఉద్యోగ, ఉపాధ్యాయులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు తప్పనిసరిగా పాల్గొనాలని ఆయన కోరారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని జీవో నెంబర్ 3 రిజర్వేషన్ ను చట్టబద్ధం చేస్తూ చంద్రబాబు ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని, ప్రతిపక్ష నేతగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరకులో నిర్వహించిన ఎన్నికల సభలో ఇచ్చిన హామీను అమలు చేయాలని, ఆదివాసీ నిరుద్యోగ గిరిజన యువతీ, యువకుల కోసం ప్రత్యేక డీఎస్సీ ప్రకటించాలని చట్టు. మోహన్ డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో ఆదివాసీ పరిరక్షణ సమితి కార్యనిర్వాహక సభ్యులు పాల్గొన్నారు.

# జి ఓ 117 రద్దు తరువాతే పనిసర్దుబాటు చేయాలి

## ఏ పి టి ఎఫ్

బొబ్బిలి, ఆగస్టు 4, మేజర్‌న్యూస్: పాఠశాల విద్యను అస్తవ్యస్తం చేసిన , అనేక పాఠశాలలు మూసివేతకు ,వేల పాఠశాలలను ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మార్చిన, ప్రాథమిక విద్యారంగాన్ని నిర్వీర్యం అయ్యింది .ఈ మేరకు 117 వ జి ఓ ను రద్దు చేసిన తరువాతే పని సర్దుబాటు ప్రక్రియ నిర్వహించాలని ఏ పి టి ఎఫ్ రాష్ట్ర అకడమిక్ కన్వీనర్ జె సి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం స్థానిక ఎన్ జి ఓ హోమ్ లో ఎపిటి ఎఫ్ వివిధ మండలాల ప్రతినిధులతో అత్యవసర సమావేశాన్ని గౌరవాధ్యక్షులు జోగినాయుడు నిర్వహించారు. ఈ సమావేశంలో జె సి రాజు మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం గతప్రభుత్వ విధానాలనే కొనసాగిస్తూ విద్యార్థులను ఉపాధ్యాయులను,తల్లితండ్రులను ఆందోళనకు గురిచేస్తున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో 117 వ జి ఓ ను రద్దు చేస్తామని , అస్తవ్యస్థమైన విద్యారంగాన్ని గాడిన పెడతామని మాట ఇచ్చారన్నారు. తక్షణమే 117 జి ఓ రద్దుచేసివిద్యాశాఖలో నెలవారీ పదోన్నతులు ఇవ్వాలని ఆ తరువాతే పని సర్దుబాటు ప్రక్రియ నిర్వహించాలని డిమాండ్ చేశారు. నేటికి 117వ జి ఓ రద్దు చేయకుండా పని సర్దుబాటును ఆదేశాలు ఇవ్వటం ఎంతవరకు సమంజసమని అన్నారు. ఈ సంవత్సరం జనవరి నెల నుండి జూన్ వరకు చాలా మంది




ఉపాధ్యాయులు పదవీవిరమణ చేశారని ,ఉపాధ్యాయ ఖాళీలు ఇప్పటిలో భర్తీ చేసే అవకాశం కనిపించటం లేదని తక్షణమే పదోన్నతులు కల్పించి ఆ తరువాతే పని సర్దుబాటు చేయాలన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బి. పద్మావతి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు ఏ మాధ్యమంలో పరీక్షలు రాయాలో ప్రభుత్వం స్పష్టత నివ్వాలన్నారు. తెలుగు మాధ్యమంలో పరీక్షలు రాయటానికి అవకాశం కల్పించాలని ఆమె కోరారు.ఈ సమావేశంలో ప్రవీణ్ కుమార్, ఎల్లయ్య, రామ కృష్ణ, లక్ష్మణరావు, దర్శనం, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# తరువు అందరి పాలిట కల్పతరువు

## సత్య సాయి సంస్థలచే మొక్కలు నాటే కార్యక్రమం



నరసన్నపేట, ఆగస్టు 4, మేజర్‌న్యూస్: నరసన్నపేట జోన్ లో గల సత్య సాయి భజన మండలి, సత్య సాయి సేవా సంస్థలు ఆధ్వర్యంలో కోమర్తి, యారబాడు, ఉర్లాం పాఠశాలల ఆవరణలో ప్రేమ తరువు కార్య క్రమం లో భాగముగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యసాయి సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ మొక్కలు మానవ జీవన ప్రమాణాలు పెంచుతాయని, ఆరోగ్యానికి, ఆశ్రయానికి, ఆకలికి మొక్కలు ప్రతి జీవికి అవసరమని, మొక్కలను సంరక్షించడం ద్వారానే ప్రకృతి సమతుల్యత ఏర్పడుతుందని, మొక్కలను సంరక్షించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని, భగవాన్ సత్యసాయి బాబా వారి దివ్య సందేశముతో కల్పతరువు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ సేవా కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు యస్. రామ చంద్ర రావు, వట వృక్షము ఇన్చార్జి రమణ మూర్తి , జాయింట్ సేవా దళ్ ఇన్చార్జి రమణ మూర్తి, మహిళా సేవాదళ్ సమన్వయ కర్త శ్రీమతి అమ్మాయమ్మ, నర సింహా మూర్తి, ప్రేమ తరువు ఇన్చార్జి మౌళి, జిల్లా రైస్ ఇంచార్జీ పి . వి . రమణ, రెడ్డి ల్యాబ్స్ డిప్యూటీ మేనేజర్ హరి బాబు దంపతులు గ్రామ పెద్దలు, జోనల్ కన్వీనర్ మూర్తి అల్లాడ రమణ, జిల్లా జోనల్ సాయి భక్తులు మారుతీ నగర్ మందిర కన్వీనర్ నాయుడు, సాయి భక్తులు ఆల్లాడ, ముద్దాడ పేట నడగాం , బొమ్మికి పేట, బొడ్డ పాడు,రెల్లి వలస కన్వీనర్లు అల్లాడ యూత్ సాయి భక్తులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన ఇన్చార్జ్

# ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు

## కార్యకర్తల కోలాహాల మధ్య భారీ బైక్ ర్యాలీ



నరసన్నపేట, ఆగస్టు 4, మేజర్‌న్యూస్: నరసన్నపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ బలగ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలను జనసేననాయకులు,వీర మహిళలు జన సైనికులు, యువ కార్యకర్తలుఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తమ నియోజకవర్గ అభిమాన నాయకునికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన జనసైనికులు ప్రవీణ్ కుమార్ గృహం నరసన్నపేట గాంధీనగర్ 4 నుండి పెద్ద పేట లోని పార్టీ కార్యాలయం వరకు తీన్మార్ డప్పులతో, బాణాసంచా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరము పార్టీ కార్యాలయంలో భారీ కేక్ కటింగ్ తో జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ బలగ ప్రవీణ్ కుమార్ తో పాటు, నాలుగు మండలాల నాయకు లు, జనసైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా చౌడేశ్వరి దేవి పూజలు



మక్కువ, ఆగస్టు 4, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని శ్రీ సాయి రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో చౌడేశ్వరి దేవి పూజలను ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. అర్చకులు మణికంఠ స్వామి ఆధ్వర్యంలో శాస్త్రోక్తముగా కుంకుమాభిషేకాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు కుంకుమ పూజలో పాల్గొని అమ్మవారి దివ్య ఆశీస్సులను పొందారు. అనంతరం సుమారు 2000 మందికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాంగుల కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రిని కలిసిన రాజీవ్ గాంధీ యూనివర్సిటీ డైరెక్టర్



శ్రీకాకుళం, ఆదివారం 4, మేజర్‌న్యూస్: కేంద్ర మంత్రి విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ను కలిసిన రాజీవ్ గాంధీ యూనివర్సిటీ డైరెక్టర్ ఆచార్య బాలాజీ,పరిపాలన అధికారి ముని రామకృష్ణ మర్యాద పూర్వకంగా కలిశారు ఆర్జియుకేటి మౌలిక వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు ఈ ఆరు సంవత్సరాల విద్యార్థులు ఇంజనీరింగ్ మూడవ నాల్గవ సంవత్సరాల విద్యార్థులు నూజివీడు క్యాంపస్ లో ఉంటున్నారు అని వీలైనంత తొందరగా నూజివీడు లో ఉన్న విద్యార్థులు ను శ్రీకాకుళం క్యాంపస్ కి తీసుకుని వచ్చేలా చూడాలని విద్యా ర్థులు క్లాస్ రూమ్ అకామిడేషన్ చాలక తీసుకుని రావటం లేదనీ మంత్రి కి డైరెక్టర్ బాలాజీ పరిపాలన అధికారి ముని రామకృష్ణ వివరించారు. మంత్రి సాను కూలంగా స్పందించారు వీలైనంత తొందరగా బిల్డింగ్ వర్క్ పూర్తి చేసి విద్యార్థులు తీసుకుని వచ్చేలా చేద్దామని చెప్పారు.మంత్రి రామ్ మోహన్ నాయుడు కు డైరెక్టర్ ఆచార్య బాలాజీ పరిపాలన అధికారి ముని రామకృష్ణ ధన్యవాదాలు తెలిపారు.

## 472వ రోజుక చేరిన అన్న క్యాంటీన్

శ్రీకాకుళం, ఆగస్టు 4, మేజర్‌న్యూస్: సంకల్ప బలం ముందు లక్ష్యం కూడా చిన్నబోతుందని నిత్యాన్నదానంతో నిరూపించారు ఎమ్మెల్యే గొండు శంకర్. అన్న క్యాంటీన్ ద్వారా పేదలకు కడుపు నిండా భోజనం పెట్టడం కూడా భారంగా భావించిన వైకాపా సర్కార్.. తెలుగుదేశం పార్టీ హయాంలో ప్రారంభించిన అన్నా కాంటీన్లను మూసివేసి పేదల కడుపు కొట్టింది. అయితే శ్రీకాకుళం నియోజకవర్గంలో మాత్రం చంద్రబాబు బాటలో పయనిస్తూ ఎమ్మెల్యే గొండు శంకర్ పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. అంతే కాదు 472రోజులుగా ఆచరణలో పెట్టి నిత్యం వందలాది మంది పేదలు, ఆనాథలు, అభాగ్యులు, అన్నార్తులకు అన్నా క్యాంటీన్ ద్వారా ఉచితంగా ఆకలి తీరుస్తున్నారు. ప్రభుత్వానికి, వైకాపా నాయకులకు సాధ్యంకాని, చేయలేని సాయాన్ని పేదలకు అందజేసి వారితో జేజేలు పలికించుకుంటున్నారు. నగరంలోని ఏడు రోడ్ల కూడలి, పాత బస్టాండ్ ప్రాంతాల్లో ప్రతిరోజూ క్రమం తప్పకుండా అన్నా క్యాంటీన్ నిర్వహిస్తూ వస్తున్నారు.

## ఆంధ్రా క్రికెట్ అసోయేషన్ త్రీమెన్ కమిటీలో మాజీ మంత్రి వర్యులు శ్రీ సుజయ్ కృష్ణ రంగారావు




బొబ్బిలి, ఆగస్టు 4, మేజర్‌న్యూస్: విజయవాడలో ఓ ప్రైవేట్ హొటల్లో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ జనరల్ బాడి ప్రత్యేక సమావేశం ఆదివారం జరిగింది. ప్రస్తుత అధ్యక్ష శరత్ చంద్రారెడ్డి, కార్యదర్శి గోపినాథ్ తో పాటు ఇతర సభ్యులు రాజీనామాలు సమర్పించారు. వెంటనే త్రీ మెన్ కమీటీనీ అసోసియేషన్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాజీ మంత్రి వర్యులు శ్రీ సుజయ్ కృష్ణ రంగారావు ఈ కమిటీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు . విజయనగరం జిల్లాకు చెందిన మాజీ మంత్రి వర్యులు సుజయ్ తో పాటు అనంతపురానికి చెందిన మాంచవ్ , గుంటూరుకి చెందిన మురళీ కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఎన్నికలు జరిగేంత వరకు త్రీమెన్ కమిటీ ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ నిర్వహణ బాధ్యతలు కొనసాగిస్తుంది.

## అనాధ ఆశ్రమం పిల్లలకు

# పుస్తకాలు, పెన్నులు పంపిణీ



బొబ్బిలి, ఆగస్టు 4, మేజర్‌న్యూస్: స్నేహితులు దినోత్సవం సందర్భముగా మా వెల్ కమ్ బ్యాచ్ ఫ్రెండ్స్ సర్కిల్ 25 వ వసంతములు పూర్తి చేసుకొన్న తరుణంలో బొబ్బిలి శిరిపురపు వీధి లో వున్నా హ్యాండ్ ,హ్యాండ్ అనాథ ఆశ్రమము లో పిల్లలకు పుస్తకాలు పెన్నులు, భోజనాలు అందించడం జరిగింది.ఈ కార్య క్రమం లో వెల్ కమ్ బ్యాచ్ ఫ్రెండ్స్ లంక రమేష్, పాలారావు, కంచి అప్పారావు, సన్నీ, మహేష్, కే, వెంకట్రావు, త్రినాథ, విక్రమ్ సింగ్, గేదెల సతీష్, వీర్రాజు, సంతోష్, పాల్గొన్నారు.

## నూకాంబిక అమ్మవారి ఆలయంలో అనకాపల్లి ఎం.పీ సీ.ఎం రమేష్



**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** అనకాపల్లి నూకాలమ్మ దర్శనం కొరకు భాజపా అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీ.ఎం రమేష్ మరియు కూటమి నాయకులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ సీఎం రమేష్ మాట్లాడుతూ ఆషాడ మాసం ఆదివారం నాడు అమావాస్య పుష్యమి నక్షత్రం రావడం ఎన్నో ఏళ్లకు ఒకసారి వచ్చే మహిమోపతమైన పర్వదినాన ఉత్తరాంధ్ర ఇలవే ల్పు అమ్మ నూకాలమ్మ దర్శనం చేసుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపా రు. అనంతరం వేదపండితులకు ఆలయ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు. కార్యక్రమం లో కూటమి నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## జిజి హెచ్ ఎస్ పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**గాజువాక, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** గాంధీ గ్రామ్ హై స్కూల్ 1970-71 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక 53 సంవత్సరాల తర్వాత గాజువాక జి ఎం టి ఫంక్షన్ హాల్ నందు సుమారు 80 మందితో స్నేహితుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 53 సంవత్సరాల తర్వాత స్నేహితులు దినోత్సవం పురస్కరించుకొని గాంధీ గ్రామ్ హై స్కూల్ పూర్వ విద్యార్థులందరూ ఒక దగ్గరకు చేరి స్నేహితుల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. స్నేహితులు ముందుగా ఫ్రెండ్షిప్ డే బ్యాండ్ లు చేతికి ఒకరికొకరు కట్టుకొని స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా అనేక వినోద సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్ గా మాటూరి శ్రీనివాస రావు లు సారథ్యం వహించారు. ముందుగా గత 53 సంవత్సరాల లో మృతి చెందిన మిత్రులచిత్రపాటలకు పూలతో ఘన నివాళులర్పించార. ఈ కార్యక్రమంలో స్విట్జర్లాండ్,లండన్ అమెరికా,వంటి విదేశాలనుంచి, హైదరాబాద్, చెన్నై, కాకినాడ, తదితర ప్రాంతాల నుంచి పూర్వ విద్యార్థులు,స్నేహితులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాటూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ స్నేహబంధం గొప్పతనాన్ని గూర్చి మాట్లాడుతూ స్నేహానికి కులం మతం, రాష్ట్రం ప్రాంతం ఆడ మగ తేడా ఉండదని అందరిని కలిపేది స్నేహబంధం అని అభివర్ణించారు.




సాయంత్రం వరకు ఆటపాటలతో ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఎంతో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పీబి కే ఆనంద్, బి.సంజీవరావు, బి తులసి రావు,కే రామకృష్ణ,కాండ్రేగుల త్రినాథ్,బి వెంకటేశ్వరరావు, బుడగు,మల్ల అన్నపూర్ణ,కె వరలక్ష్మి,జిటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రావణమాసం పూజలు ప్రారంభం



**గాజువాక, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా శ్రావణమాస పూజలు త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి దివ్య మంగళా శాసనాలతో శ్రావణమాస పూజలు జీవీఎంసీ 87వ వార్డు లక్ష్మీపురం కాలనీలో గల కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా నిర్వ హించనున్నామని ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఆగస్టు 9, 16, 23, 30వ తేదిల్లో సాయంత్రం మహాలక్ష్మి అమ్మవారికి సహస్రనామా కుంకుమార్చన జరుగుతుందని తెలిపారు. 19న శ్రావణ పౌర్ణమి సందర్భంగా ఉదయ 7 గంటలకు యజ్ఞోపవీతయ శాస్త్రీయంగా మార్పించటం జరుగుతుంద న్నారు. 9.30గంటల నుంచి శ్రీ మహాలక్ష్మి హెూమం జరుగుతుందని వివరించా రు. ప్రతి రోజు ఓ ప్రత్యేక పూజా కార్యక్రమంతో పాటు శ్రావణ హెూమం నిర్వహించ నున్నామని ఆలయ అర్చక స్వామి కోగంటి శ్రీనివాసచార్యులు తెలిపారు. సమా వేశంలో ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా స్నేహితుల దినోత్సవం వేడుకలు

### బెస్ట్ ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో లాంగ్ వాక్ పోటీలు



**అనకాపల్లి, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** బెస్ట్ ఫ్రెండ్స్ క్లబ్ అనకాపల్లి ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం వేడుకలు ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. రింగ్ రోడ్డు జంక్షన్ నుండి లాంగ్ వాక్ పోటీలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ట్రాఫిక్ సిఐ పైడపు నాయుడు పాల్గొని పోటీలను ప్రారంభించారు. అనంతరం గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఎన్టీఆర్ వంద పడకల జిల్లా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు బెస్ట్ ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు, పాలకవర్గ సభ్యులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ గౌరవ అధ్యక్షులు పెంటకోట నర్సింగరావు, చైర్మన్ పిఎస్ అప్పారావు, అధ్యక్షులు బిఎస్ఎంకె జోగినాయుడు, కార్యదర్శి పెంటకోట ప్రభాకర్, కోశాధికారి బర్రికలు శ్రీనివాసరావు, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ క్యాంపు-బ్లడ్ డొనేషన్ శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు



**పరవాడ, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** ఓనస్ ఫౌండేషన్ 3వ వార్షికోత్సవం సందర్భంగా వెన్నెలపాలెం లో గల ఎంపిపి పాఠశాలలో ఏర్పాటు చేసిన మెడికల్ బ్లడ్ డొనేషన్ క్యాంపు ని మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి ప్రారంభించారు. ఈ క్యాంపు లో పాల్గున్న డాక్టర్స్ తో మాట్లాడి వాళ్ళని మరియు శిబిరాన్ని ఏర్పాటు చేసిన ఓనస్ ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. ఓనస్ ఫౌండేషన్ వారు గత మూడు సంవత్సరాలుగా చేస్తున్న కార్యక్రమాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని అన్నారు. ముఖ్యంగా యువత ఈ విధంగా ఫౌండేషన్ పెట్టి ప్రజలకు మంచి చెయ్యాలనే ఆలోచన రావటం గొప్పవిషయమని ఇలాంటి కార్యక్రమాలకి తాను ఎప్పుడు సహకరిస్తానని అన్నారు. అనంతరం స్నేహితులు రోజు కి గుర్తుగా మొక్కని నాటారు.

ఈ మెడికల్ క్యాంపు ని దాదాపు 300 మంది వినియోగించుకున్నారని అలాగే బ్లడ్ డొనేషన్ క్యాంపు లో 82 మంది బ్లడ్ డొనేట్ చేసినట్లు ఫౌండేషన్ వాళ్ళు తెలిపారు. ఈ కార్యక్రమం లో పైల సన్యాసిరావు మాజీ ఎంపీటీసీ . పైల వర లక్ష్మి. గొంప మారు నాయుడు,బండారు వీరు నాయుడు, లోకి రెడ్డి అభి నాయుడు. వెన్నెల గిరి, పైల ప్రసాద్,బోజంకి అప్పలనాయుడు, వెన్నెల ప్రసాద్,వెన్నెల నర్సింగరావు మరియు జై హనుమాన్ యూత్, బండారు యువసేన మరియు ఓనస్ ఫౌండేషన్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

## వారపు సంతలో గిరిజనులకు అవగాహనా సదస్సు

### భారీ ర్యాలీ నిర్వహించిన కొయ్యూరు సీఐ పి వి వెంకటరమణ మంప ఎస్సై లోకేష్ కుమార్




**కొయ్యూరు, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ మరియు పాడేరు ఎడిషనల్ ఎస్పి ధీరజ్ ఆదేశాల మేరకు, ఆపరేషన్ పరివర్తన లో భాగంగా ఆదివారం కొయ్యూరు వారపు సంతలో కొయ్యూరు సీఐ పీ.వి వెంకటరమణ, మంప ఎస్సై లోకేష్ కుమార్, వారి సిబ్బంది తో కలిసి బూదరాల్ల మరియు పరిసర ప్రాంత ప్రజలతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ,ఎస్ఐలు మాట్లాడుతూ గంజాయి పంటలు పండించడం, రవాణా చేయడం, నాటు సారా తయారీ అమ్మకాలు చట్టరీత్యా నేరమని, శిక్ష తప్పదని హెచ్చరించారు. యువత మత్తు పదార్థాలకు బానిసై జీవితాలు నాశనం చేసుకోవద్దని అవగాహన కలిగించారు. గంజాయి పంటకు బదులు ప్రత్యమ్నాయి పంటల వైపు మొగ్గచూపి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ప్రజలకు హిత బోధ చేశారు.

## ఆశావర్కర్స్ సమస్యలపై స్పీకర్ అయ్యన్నపాత్రుడుకు వినతి పత్రం



**నర్సీపట్నం, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** ఏ.పి.ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అనకాపల్లి జిల్లా కమిటి సభ్యులు ఆదివారం నర్సీపట్నంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడును ఆయన నివాసంలో కలిసి పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్స్ ను ప్రభుత్వం కార్మికులుగా గుర్తించాలని, ఇతర సౌకర్యాలను కల్పించాలని కోరారు. దీర్ఘకాలంగా పని చేస్తున్న ఆశా వర్కర్స్ కు కనీస వేతనాలు చెల్లించాలని, తమ సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ సెలవులు, రిటైర్మెంట్, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం, సంక్షేమ పథకాలు అమలుచేయాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడుకు విజ్ఞప్తి చేశారు.

## అనకాపల్లి కలెక్టర్ ఆఫీస్‌లో బిఎస్ఎన్ఎల్ సెల్ సిగ్నల్స్ ఉండవు

### కలెక్టర్ ఆఫీస్ సమీప ప్రాంతాల ప్రజల ఫిర్యాదులు చేస్తున్న పట్టించుకోని బిఎస్ఎన్ఎల్ అధికారులు

**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** దేశమంతా ఫోర్ జి ఫైవ్ జి నెట్వర్క్ లకు తమ సెల్ సిగ్నల్స్ స్థాయిని పెంచుతున్నామని మారుమూల అటవీ ప్రాంతాలలో సెల్ఫోన్ సిగ్నల్స్ అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామంటున్న బిఎస్ఎన్ఎల్ అధికారులు మాత్రం మైదాన ప్రాంతంలో ఉన్న జిల్లా ప్రధాన కేంద్రం అనకాపల్లికి రెండు కిలోమీటర్ల దూరంలో జిల్లా ప్రధాన కార్యాలయం జిల్లా కలెక్టర్ ఆఫీసు సమీప ప్రాంతాలలో బిఎస్ఎన్ఎల్ సెల్ సేవలు లభించక వినియోగదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కలెక్టర్ కార్యాలయం, ఎస్పీ కార్యాలయం తో పాటు అనేక కార్యాలయాల సిబ్బంది తమ కార్యాలయాలలో బిఎస్ఎన్ఎల్ సెల్ సిగ్నల్స్ లేకపోవడంతో పేరుకు బిఎస్ఎన్ఎల్ సిం లు ఉన్న వేరే సెల్ సిగ్నల్స్ పై ఆధారపడాల్సిన పరిస్థితి ఇక్కడ ఏర్పడింది. అనకాపల్లి మండలంలో కలెక్టర్ కార్యాలయమే కాక సమీపంలో ఉన్న రేభాక కాలనీ ,గొలగం , కాపు శెట్టి వారి పాలెం చింతనిప్పుల అగ్రహారం తదితర గ్రామాలలో కూడా బిఎస్ఎన్ఎల్ సేవలు కావాలంటే ఇంటి మొదటి లేదా రెండవ అంతస్తు పైకి ఎక్కాల్సిందే. కలెక్టర్ కార్యాలయం, ఎస్పీ కార్యాలయంలో కూడా రెండవ అంతస్తుకు వెళ్తేనే గాని బిఎస్ఎన్ఎల్ సెల్ సేవలు అంతంతమాత్రంగా అందుతాయని పలువురు కార్యాలయ ఉద్యోగులు కార్యాలయానికి పనులు పై వచ్చిన వారు అంటున్నారు. కలెక్టర్ కార్యాలయం ఏర్పడి రెండు సంవత్సరాల కావస్తున్న అనకాపల్లి కలెక్టర్ కార్యాలయంలోను సమీప ప్రాంతాల్లోనూ బిఎస్ఎన్ఎల్ సెల్ సిగ్నల్స్ మాత్రమే అధికారులు మెరుగుపర చలేక పోయారు.




మారుమూల ప్రాంతాలైన ఏజెన్సీలో బిఎస్ఎన్ ఎల్ అనేక సెల్ టవర్ లు ఏర్పాటు చేసి సిగ్నల్ అందిస్తు న్నామని గొప్పలు చెబుతున్నా అధికారులు కీలకమైన పారిశ్రామిక ప్రాంతం మైదాన ప్రాంతంలో ప్రధానమైన అనకాపల్లి పట్టణానికి సమీపంలో ఉన్న శంకరం గ్రామంలో గల కలెక్టర్ కార్యాలయం సమీప ప్రాంతాలలో బిఎస్ఎన్ఎల్ సెల్ సిగ్నల్స్ ఏర్పా టుకు బిఎస్ఎన్ఎల్ అధికారులు చర్యలు తీసుకుపోకపోవడంపై పలువురు బిఎస్ఎన్ఎల్ వినియోగదారులు నిరసన వ్యక్తం చేస్తూ వేరే సెల్ సిగ్నల్స్ లభించే వాటిపై మార్పుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికైనా బిఎస్ఎన్ఎల్ అధికారులు అనకాపల్లి కలెక్టర్ కార్యాలయం సమీప ప్రాంతాలలో బిఎస్ఎన్ఎల్ సిగ్నల్స్ వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని పలువురు వినియోగదారులు కోరుతున్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన జోగ ముత్యాలు



**ఆనందపురం, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును విశాఖ జిల్లా పార్లమెంటరీ కార్యదర్శి జోగ. ముత్యాలు మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా నియోజకవర్గంలో బీసీల సమస్యల మీద ముఖ్యంగా గత,వైసిపి ప్రభుత్వ హయాంలో బీసీలపై జరిగిన దాడులను వివరించి వారికి న్యాయం చేయాలని నామినేటెడ్ పదవుల్లో బీసీలకు ముఖ్య స్థానం కల్పించాలని గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూ అక్రమాల మీద పూర్తి దర్యాప్తు జరిపి విశాఖ పార్టీ జిల్లా కార్యాలయంలో ,సమస్యలపై గ్రీవెన్స్ ఏర్పాటు చేసి ఫిర్యాదుదారుల నుండి అర్జీలు స్వీకరించాలని ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి అవకాశం మేర గ్రీవెన్స్ ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## యువకుడు అదృశ్యంపై కేసు నమోదు

### -రిజర్వాయర్లో గాలింపు చర్యలు -ఎస్ఐ లక్ష్మణరావు

**రావికమతం, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** రావికమతం మండలం చీమలపాడు శివారు దుకులమ్మపాడు గ్రామానికి చెందిన గిరిజన యువకుడు శనివారం ఆదృశ్యం అయ్యాడన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కొత్తకోట ఎస్సై లక్ష్మణ రావు ఆదివారం తెలిపారు. దుకులమ్మపాడు గ్రామానికి చెందిన ఈదల చిన అప్పారావు ఉరఫ్ సంజీవి(35) శనివారం ఉదయం 10 గంటల సమయం లో ఇంటి నుంచి బయటకు వెళ్తుండగా సోదరి ధోని గడ్డమ్మ ఎక్కడికి వెళ్తున్నావ్ అని ప్రశ్నించిందన్నారు. ఇప్పు డే వస్తానంటూ బయటికి వెళ్లిన యువకుడు ఆదివారం మధ్యాహ్నం వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో సోదరి గడ్డమ్మ తమకు ఫిర్యాదు చేసిందని ఎస్సై తెలిపారు. చిన అప్పారావు గ్రామ సమీపంలో కల్యా ణపు లోవ జలాశయం లో తరచూ చేపల వేటకు వెళ్తున్నట్టు తమ దర్యాప్తులో తెలిందన్నారు. అదృశ్యమైన వ్యక్తికి చెందిన నాటు పడవ ( దోనే )లో జలాశయం వద్ద ఉందని అతని చేతి తువ్వాలు కత్తి ఉన్నందున . ప్రమాదవశాత్తు ఏమైనా జారీ పడిపోయాడ ఏమైనా జరిగింద కోణంలో దర్యాప్తు చేపడుతున్నామన్నారు. దీనిలో భాగంగా ఘటనా స్థలంలో గజ ఈత గాళ్ళు, ఫైర్ సిబ్బంది తో రిజర్వాయర్లో గాలింపు చర్యలు చేపట్టమన్నారు. అయినప్పటికీ ఆచూకీ లభించలేదన్నారు. తదుపరి చర్యల కోసం తహసీల్దార్, ఆర్ డిఓ జిల్లా కలెక్టర్ కు సమా చారం అందించ నున్నమని ఎస్సై తెలిపారు. . ఇదిలావుండగా గ్రామంలో యువకుడు చిన అప్పారావు అదృశ్యం పై పలు అనుమానా లు వ్యక్తం అవుతున్నా యి. శనివారం ఉదయం ఇదే గ్రామానికి చెందిన మరో ఇద్దరు వ్యక్తులు జలాశయం వైపు చిన అప్పారావును తీసుకు వెళ్లారని వారి మధ్య గతంలో తగాదాలు ఉన్నందున అదృశ్యంపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

## అబ్బురపరిచిన సత్య హరిశ్చంద్ర నాటకం

### -కళాకారులను ఆదుకోవాలి -ప్రభుత్వాలకు వంకాయల మారుతి ప్రసాద్ విజ్ఞప్తి



**విశాఖపట్నం, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** కళాకారులను ఆదుకోవాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడం బాధాకరమని కలియుగ వీరబాహుడు. "నంది అవార్డు" గ్రహీత వంకాయల మారుతి ప్రసాద్ అన్నారు. విశాఖ ఉషారాణి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో ఆదివారం ప్రదర్శించిన హరిశ్చంద్ర నాటకం అందరినీ ఆకట్టుకుంది.. ఈ కార్యక్రమంలో భాగంగా రామాంజనేయ యుద్ధ సీను, సత్య హరిశ్చంద్రుడు అమ్మకం సీను, కాటి సీను ప్రదర్శనలు ఆద్యంతం అలరించాయి. శ్రీరాముడిగా కందుల గున్నేశ్వరరావు, ఆంజనేయుడిగా ఏలూరు పైడిరాజు, హరిశ్చంద్రుడిగా టి. నర్సినాయుడు, నక్షత్రగా టి శ్రీనివాసరావు, వీరబాహుడుగా వంకాయల మారుతి ప్రసాద్ అద్భుతమైన నటనను ప్రదర్శించారు. ఈ మహా అద్భుత ఘట్టాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. అనంతరం వంకాయల మారుతి ప్రసాద్ మాట్లాడుతూ నేషనల్ బాక్సర్ కీర్తిశేషులు వంకాయల ఉషారాణి పేరు మీదుగా 2018 నుంచి అసోసియేషన్ ద్వారా నిర్వహిస్తున్న అనేక కార్యక్రమాలు కరోనా కారణంగా ఇప్పటివరకు నిలిపివేశామని చెప్పారు. తిరిగి 20వ నెలవారి కార్యక్రమంగా ఎందరో కళాభిమానుల మధ్య విజయవంతంగా ప్రదర్శించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కళాకారుల జీవనోపాధి అద్వాన్న పరిస్థితుల్లో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. నూతనంగా ఏర్పాటైన టిడిపి ప్రభుత్వం అనేకమందికి 4000 పెన్షన్ చేసి కళాకారులకు యధావిధిగా 3000 రూపాయలు పెన్షన్ మాత్రమే ఇవ్వడం బాధాకరమన్నారు. కళాకారులకు కూడా 4000 పెన్షన్ ఇవ్వడంతో పాటు ఆదుకునే దిశగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ చలన చిత్ర నటులు, దర్శకులు, నిర్మాత ఐనవోలు ప్రసన్న కుమార్, రైటర్స్ అకాడెమీ చైర్మన్ వి.వి. రమణమూర్తి, విజయ్ నిర్మాణ్ కంపెనీ అధినేత సూరప్పనేని విజయ్ కుమార్, పైడా కళాశాలల అధినేత పైడా కృష్ణ ప్రసాద్, మాజీ డిప్యూటీ మేయర్, ఎ.పి. మా అధ్యక్షులు దాడి సత్యనారాయణ, శ్రీమాతా కళాపీఠం అధ్యక్షులు పల్లి నాగభూషణం, 25వ వార్డు కార్పొరేటర్ సారిపల్లి గోవిందరావు, విశాఖ జిల్లా ప్రజా నాట్య మండలి గౌరవ అధ్యక్షులు దండు నాగేశ్వరరావు, జీవిఎంసి గ్రేడ్ -1 అధికారి పల్లి నల్లనయ్య తదితరులు పాల్గొన్నారు.



## వైసిపి నాయకులు భయభ్రాంతులకు గురిచేయడంపై టిడిపి అభ్యంతరం



**రేగిడి, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** మండల సర్వసభ్య సమావేశంలో వైసిపి నాయకులు అధికారులను భయభ్రాంతులకు గురిచేయడం, హెచ్చరికలు ఇవ్వడం పై మండల టిడిపి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది.సోమవారం టిడిపి కార్యాలయంలో టిడిపి శ్రేణులు సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం హయాంలో ఇసుకను పెద్ద నాయకులు లారీలతోను, మండల చోటా నాయకులు ట్రాక్టర్ లతో అక్రమ రవాణా చేసి ఇప్పుడు ఇసుకపై మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందన్నారు. మండలపరిషత్ నిధుల వ్యయం లో గతమూడేళ్ళనుండి అవకతవకలకు పాల్పడిన వైసిపి నాయకులపై బహిరంగ విచారణకు డిమాండ్ చేస్తున్నామన్నారు.మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో పదుల సంఖ్యలో ఉన్న టేకు, నిద్ర గన్నేరు తదితర చెట్లను నిబంధనలకు విరుద్ధంగా వైసిపి నాయకులు నరకడంపై అటవీ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసి నిజాలు తేలే వరకు మండల టిడిపి పోరాతోందన్నారు.

మండలంలో సచివాలయ భవనాలకు కేటాయించిన పదివేల సిమెంట్ బస్తాలు పక్కతోవ పట్టడం ఈ విషయం లో పంచాయతీ రాజ్ ఏఇ రామకృష్ణ ఆత్మహత్య చేసుకోవడంపై సిబి సిఐడి విచారణకు మండల టిడిపి పార్టీ డిమాండ్ చేస్తుందన్నారుఈ వ్యవహారం లో గతంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిఆర్డిఎ పి డి,మండలపరిషత్ ప్రత్యేకాధికారి విచారణ జరిపిన నివేదికలు బయటపెట్టి దోషులను కఠినంగా శిక్షించాలన్నారు.

## భగత్ సింగ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్నేహితులు రోజున మెగా రక్తదాన శిబిరం



**కొత్తూరు, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** స్నేహితులు రోజు సందర్భంగా నివగాం రోడ్ గల గోగుల వారి కాంప్లెక్స్ లో భగత్ సింగ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం నిర్వహించారు.జేమ్స్ ఆసుపత్రి సౌజన్యం తో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో రక్తం ఇచ్చేందుకు కొత్తూరు యువకులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు తమ స్నేహితుడు సారిపల్లి కృష్ణ జ్ఞాపకార్థం యువత 104 యూనిట్ల రక్తాన్ని దానం చేశారు. ఏ శిబిరాన్ని విశ్రాంత హెచ్ యం ఎద్దు గోపాలదాసునాయుడు ప్రారంభించారు. ఈ శిబిరం లో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షులు శెట్టి భానోజీరావు పాల్గొని కార్యక్రమం పర్యవేక్షించారు. స్నేహితులు రోజున ఇటువంటి కార్యక్రమం భగత్ సింగ్ ట్రస్ట్ చేపట్టడం అభినందనీయమన్నారు. పేద ప్రజలు కష్టాల్లో భగత్ సింగ్ ట్రస్ట్ తమవంతు సహాయ సహకారాలు అందించడం సంతోష కరమని గోపాలదాసు నాయుడు అన్నారు. రక్తం దానం చేసిన యువత కు పండ్ల రసం, భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పొగిరి రవి , పొగిరి వినోద్ , సంతోష్ కుమార్ శాంత్రో, అల్లు భగవాన్, కడగల పోలీనాయుడు, బుద్దల శ్రీనివాసరావు, కొల్ల రాజేష్, చోడవరపు సింహాచలం, పెద్దిన సంతోష్, పొట్నూరు రమేష్ ,సారిపల్లి కిరణ్, బోర జనార్ధనారావు, జేమ్స్ ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 13,14,15లో భీమిలి ప్రభుత్వ ఉన్నత పాఠశాల శత వసంతాల వేడుకలు

**భీమునిపట్నం, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** డిసెంబర్ 13,14,15 తేదీల్లో భీమిలి ప్రభుత్వ ఉన్నత పాఠశాల శతవసంతాల వేడుకలు నిర్వహిస్తామని పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు గాడు అప్పలనాయుడు అన్నారు. ఆదివారం భీమిలి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యను అభ్యసించిన వారు ఈరోజు దేశంలో ఉన్నత స్థాయిలో ఉన్నారని, చాలామంది విదేశాల్లో స్థిరపడ్డారని వారందరికీ ఆహ్వానం పంపుతామని, డిసెంబర్ 15న జరిగే ముగింపు కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ను ముఖ్య అతిథులుగా ఆహ్వానిస్తామని అన్నారు. మైలపల్లి షణ్ముఖరావు మాట్లాడుతూ ఈ వేడుకలు సంబంధించి పలు కమిటీలు ఏర్పాటు చేసామని, పాఠశాల వైభవం తెలిసేలా భీమిలి అంతా మూడు రోజుల పాటు వేడుకలు నిర్వహిస్తామని అన్నారు. ఉపాధ్యక్షులు ఎం.వి.పార్వతీశం మాట్లాడుతూ భీమిలి ప్రజలను కలుపుకుని ఈ వేడుకలు విజయవంతం చేయాలని అన్నారు. కంటుభుక్త ముత్యాలరావు మాట్లాడుతూ ఈ శతవసంతాల వేడుకల కార్యవర్గంలో భాగస్వాములుగా ఉన్నందుకు గర్వపడుతున్నామని అన్నారు. కార్యదర్శి మైలపల్లి లక్ష్మణరావు మాట్లాడుతూ సభ్యుల అభిప్రాయాలు గౌరవిస్తూ క్రమం తప్పకుండా సమావేశాలు ఏర్పాటు చేసుకుని వేడుకలు విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పూర్వ విద్యార్థులు అందరూ స్నేహితులు దినోత్సవం సందర్భంగా కెక్ కట్ చేసారు. ఈ సందర్భంగా శతవసంతాల వేడుకలకు అధ్యక్షులు గాడు అప్పలనాయుడు రూ.1,00,000/- జాయింట్ సెక్రటరీ చౌదరి సత్యరాజు రూ.20,000/- ఉపాధ్యక్షులు ఎంవి పార్వతీశం రూ10,000/- రాజేటి బసవ కృష్ణమూర్తి రూ10,000 /- విరాళాలు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి పూసర్ల శ్రీనివాస్, జాయిన్ సెక్రటరీ టి భీమా రావు, మీసాల మహిధర్, ముమ్ముడిసెట్టి సత్యానందం, విహెచ్ చిన సూర్యనారాయణ, డి. రమేష్, అత్తిలి చినబాబు, ఎల్. ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.




## స్థానిక గ్రంథాలయంలో చదవడం మాకిష్టం



**తెర్లాం, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి సిహెచ్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఆదివారం చదవడం మాకిష్టం అన్న కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా పిల్లలకు నీతి బోధన కథలు విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు కథలు ఆలీబాబా 40 దొంగలు కథలు పిల్లల వ్రాసిన కథలు అనేక నీతి కథలు పుస్తక పఠనం చేయించారు. ఈ సందర్భంగా ఆయన పాఠకులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతిరోజు గ్రంథాలయానికి పిల్లల నుంచి పెద్దల వరకు పుస్తక పఠనం చేయాలని తద్వారా లోక జ్ఞానంతో పాటు మానసిక ఉల్లాసం ఉత్తేజ కలుగుతాయి అన్నారు. ఎన్ని బాధలు ఉన్నా ఆ బాధలను పోగొట్టే మార్గమే పుస్తక పఠనం. అందుకు ప్రతి ఒక్కరూ గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు స్థానిక పాఠకులు పిల్లలు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇండియన్ జర్నలిస్ట్ సమావేశంలో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి కోరాడ



**నక్కపల్లి,** చండీఘర్‌లో జరుగుతున్న ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కౌన్సిల్ సమావేశాలకు హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి సమావేశాల్లో పాల్గొన్న సామ్నా రాష్ట్ర అధ్యక్షులు నల్లి ధర్మారావు, జాతీయ కౌన్సిల్ సభ్యులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోపాటు, నక్కపల్లి మండలం వార్త తెలుగు దినపత్రిక స్టాఫ్ రిపోర్టర్, అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కోరాడ చంద్ర రావు, పాయకరావుపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆచంట రామకృష్ణ, శ్రీకాకుళం జిల్లా చెందిన ఎం. వి మల్లేశ్వరరావు, జీవి నాగభూషణరావు, విశాఖ నుంచి రామచంద్ర రావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విలేఖరులు పలు సమస్యలను జాతీయ నాయకులు దృష్టికి తీసుకొని వెళ్ళారు.

## చంపపట్టి,చాపరాయి గేడ్డలో వంతెన నిర్మించాలి

### సిపిఎం మండల కార్యదర్శి పోతురాజు



**దుంబ్రిగుడ, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** మండలంలోని శీలం గొంది రోడ్డు చంపపట్టి గెడ్డ వద్ద, పెద్దపాడు రోడ్డు చాపరాయి జలపాతం గేడ్డ వద్ద వంతెనలు నిర్మించాలని స్థానిక సిపిఎం మండల ప్రధాన కార్యదర్శి ఎస్ బి పోతురాజు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ శీలం గొంది రోడ్డు చంప పట్టి గడ్డ వద్ద నిర్మించిన కాజ్వే గత 2014లో కురిసిన హుదూద్ తుఫానుకు కొట్టుకుపోయిందన్నారు. అప్పటినుంచి ఇప్పటివరకు వంతెన నిర్మించకపోవడంతో ఆ ప్రాంత గిరిజనులు రవాణా సౌకర్యానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. గత పంచాయతీ ఎన్నికల ముందు ఓట్లు కోసం అప్పటి స్థానిక ఎమ్మెల్యే హడావిడిగా వంతెన నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు శంకుస్థాపన చేసి మూడేళ్లు పైబడుతున్న ఇప్పటివరకు నిర్మించకుండా గిరిజనులను మోసం చేశారని విమర్శించారు. పెదపాడు కొంత గిరిజనులకు రవాణా సౌకర్యానికి చాపరాయి జలపాతం గేడ్డ వద్ద వంతెన నిర్మించడానికి అధికారులు చర్యలు తీసుకున్నట్లు చెబుతున్నప్పటికీ ఇప్పటికీ అక్కడ కూడా నిర్మించకుండా నిర్లక్ష్యం చేయడం సరికాదని ,తక్షణమే ఉన్నత స్థాయి అధికారులు స్పందించి వంతెన సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆ ప్రాంత గిరిజనులతో కలిసి ఆందోళన చేపడ తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో సుదర్శన హోమంలు

### -ప్రముఖ యజ్ఞ,యాగకర్త ఎస్ వి ఎల్ ఎన్ శర్మ యాజి పర్యవేక్షణలో కార్యక్రమం
### -పాల్గొన్న పలుప్రాంతాలకు చెందిన భక్తులు



**గరుగుబిల్లి, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో ఆదివారం సుదర్శన హోమంలు కార్యక్రమం ను ఘనంగా నిర్వ హించారు. ఈసందర్భంగా ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, అభిషేక ములు, తదితర పూజా కార్యక్ర మాలను నిర్వహించారు. అనంత రం ఆలయ ప్రాంగణంలో సుదర్శన హోమములు కార్యక్రమంను వీరఘట్టంకు చెందిన ప్రముఖ యజ్ఞ , యాగకర్త, అసంఖ్యాక దేవాలయాల ప్రతిష్టాపకులు ఎస్ వి ఎల్ ఎన్ శర్మయాజి సంపూర్ణ పర్య వేక్షణలో రుత్వికులు సత్తె నరసింహాచార్యులు సుదర్శన హోమంలు కార్యక్రమంను నిర్వహించడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు. పలు ప్రాంతాలకు చెందిన భక్తులు హోమములు కార్య క్రమంలో పాల్గొని పూజలు జరిపారు. ఈకార్యక్రమంలో పాల్గొ న్న భక్తులకు ఉచిత ప్రసాదంను అందజేశారు.

### వంధ్యత్వం గురించి విజయవంతంగా
## అవగాహన కల్పించిన ఫెర్టీ9 యొక్క ప్రచారం

**విశాఖపట్నం, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** ప్రపంచ ఐవిఎఫ్ దినోత్సవం 2024ను పురస్కరించుకుని ఫెర్టీ9 ఫెర్టిలిటీ సెంటర్ ప్రారంభించిన వినూత్నమైన టుగెదర్ ఇన్ ఐవిఎఫ్ ప్రచారాన్ని విజయవంతంగా పూర్తి చేసినట్లు వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణా రాష్ట్రాలలో నిర్వహించిన ఈ ప్రచారం ద్వారా ప్రజలలో అవగాహన మెరుగుపరచడం మరియు ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్ (ఐవిఎఫ్ ) పట్ల అంగీకారాన్ని పెంచడం లక్ష్యంగా చేసుకుంది. అదే సమయంలో వంధ్యత్వానికి సంబంధించిన అపోహలను పోగొట్టడం మరియు తమ సంతానోత్పత్తి చికిత్స గురించి తగిన సమాచారం తో నిర్ణయాలు తీసుకునేలా జంటలను ప్రోత్సహించటం చేసింది. ఈ ప్రచారం కింద, ప్రపంచ ఐవిఎఫ్ దినోత్సవ వారంలో భాగంగా ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణా అంతటా 15 వేర్వేరు ప్రదేశాలలో వీధి నాటకాలు లేదా నుక్కడ్ నాటకాలను ప్రదర్శించింది. తద్వారా అధిక సంఖ్య లో ప్రజలకు చేరువైంది. ఈ ప్రదర్శనలు అనుకూలమైన మరియు ప్రభావవంతమైన పద్ధతిలో సాధారణ ప్రజల కోసం వంధ్యత్వం మరియు ఐవిఎఫ్ పట్ల ఉన్న అపోహలను నిర్వీర్యం చేయడంలో సహాయపడ్డాయి.సంగీతం మానసిక ఆరోగ్యంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుందని నిరూపించబడింది. ఇది ఒత్తిడి మరియు ఆందోళనను తగ్గిస్తుంది. ప్రశాంతత మరియు విశ్రాంతి యొక్క భావాన్ని కలిగిస్తుంది. ఈ ప్రచారంలో భాగంగా, ఫెర్టీ9 మ్యూజిక్ ఆఫ్ హోప్ను ప్రారంభించింది, ఇది వంధ్యత్వానికి చికిత్స చేసే ప్రయాణంతో సంపూర్ణత మరియు ప్రశాంతతను అనుసంధానించడానికి రూపొందించబడిన ఒక మధురమైన సంగీతం. ఈ ట్యూన్ విడుదల సమయంలో, ప్రేక్షకులు శాంతియుత వాతావరణంలో ట్యూన్ని విన్నారు, దాని ప్రశాంతత ప్రభావాలను పూర్తిగా అనుభవించడానికి ఇది వీలు కల్పించింది. ఈ విశ్రాంతి సంగీతాన్ని జోడించడం ద్వారా, ఫెర్టీ9 తమ రోగులకు అదనపు సౌకర్యం మరియు మద్దతును అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఏపీ, తెలంగాణ వ్యాప్తంగా ఒకేసారి 3000 మంది గైనకాలజిస్టులకు ఈ ట్యూన్ని చేరవేశారు.

## జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటు వినతి



**దేవరాపల్లి, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** దేవరాపల్లిలోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటు చేసిందుకు అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ కు దరఖాస్తును ఆదివారం అందజేసినట్లు టీడీపీ మహిళ ప్రతినిధి, ఏపీ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీస్ అసోసియేషన్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నక్కెళ్ళ నాగమణి తెలిపారు. జ్యోతిరావు పూలే బీసీల హక్కుల కోసం తాను చదువుకుని, తన భార్యకు చదువు నేర్పించి బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల చదువు నేర్పించిన మహోన్నత మానవతా ఉద్యమ నిర్మాత పూలే అనే ఆమె పేర్కొన్నారు. 18వ శతాబ్దంలో వితంతువుల పిల్లలకు పాఠశాలలు పెట్టిన వీరచిత పోరాట వీరులు కాబట్టి వారి విగ్రహం ఎంపీ రమేష్ సంపూర్ణ సహాయ సహకారాలు అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# మోడల్ స్కూల్లో ఆగని రికమండేషన్ ప్రవేశాలు

### -కొనసాగుతున్న ఆరోపణల పరంపర -ఈ కథకు ముగింపు పలికేది ఎప్పుడో -పాలకుల రా స్పందించండి.. తల్లిదండ్రులు వేడుకోలు





**మెరకముడిదాం, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** వడ్డించే వాడు మనవాడైతే కడ బంతిలో కూర్చున్నా, పంచ భక్ష పరమాన్నాలు అందుతాయనే సామెత ఊరకనే పోలేదు. అచ్చం ఆ సామెతను నిజం చేసి చూపిస్తున్నారని,గర్భాం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పై పలువురు ఆరోపణలు చేస్తున్నారు. ఒక పక్క ఆరోపణలు ఉండగానే అర్హత లేకున్నా కొద్ది రోజుల కిందట ఒక విద్యార్థికి ప్రవేశం కల్పించినట్లు విశ్వసనీయ సమాచారం మేరకు తెలిసింది. ఇటీవకాలంలో ఆ స్కూలు ప్రిన్సిపాల్ పై ఆరోపణలుతో కూడిన అనేక వార్తా కథనాలు "మేజర్ న్యూస్ సూర్య దినపత్రిక"లో వెలువడ్డాయి"మోడల్ స్కూల్లో సీట్లకు భలే గిరాకీ" " మోడల్ స్కూల్ ప్రిన్స్ పాల్ నిర్వాకానికి నష్టపోయాను ఓ తండ్రి అవేదన" "ఆదర్శం అటకెక్కింది. ప్రతిభకు పాతరేశారు"వంటి ఆధారాలతో, విమర్శనాత్మక వార్తా కథనాలు ప్రచురితం అయిన సంగతి పాఠకులకు తెలిసిందే. అయితే వాటిపై కమిటీ వేసినట్లు అనధికార భోగట్టా ! నెల దినముల నుండి మోడల్ స్కూల్ పై ఇన్ని ఆరోపణలు వస్తున్నా, వాటిని నివృత్తి చేయకుండానే,కేవలం రికమండేషన్ ను "మెరిట్ " గా తీసుకొని, కొద్ది రోజుల కిందట పరీక్ష రాసి, మెరిట్ జాబితా లో లేని విద్యార్థికి మోడల్ స్కూల్లో ప్రవేశం కల్పించిన వైనం వెలుగు చూసింది. వీటిపై ఇప్పటికే ఒక వైపు త్రిసభ్య కమిటీ విచారణ పేరుతో విచారణ చేస్తుంది. విచారణ పూర్తి కాకుండానే ఆరోపణలు మొదలయ్యాయి. ఆ కమిటీ విచారణ తీరు చూస్తుంటే, "ఉలవ గుడ్డిలో ఉంగరం పారేసుకొని కుడితి కుండలో ఉంగరం" వెతికిన చందాన విచారణ ఉందని గుస గుసలూ వినిపిస్తున్నాయి. ఫిర్యాదు దారుడు ఆరోపించిన విషయాలును పరిగణన లోకి తీసుకోకుండా, కమిటీ విచారణ చేసే తీరు చూస్తుంటే ఈ సామెత ఎవరికైనా గుర్తుకు రాక మానదు. కమిటీ ఏమిటీ విధి, విధానాలు ఏమిటి అని ప్రశ్నిస్తే అబ్బే కమిటీనా! అలాంటిది ఏమీ లేదు. మాకు మేము గా సమస్యలు కోసం వేసుకున్న కమిటీ అని ఒకసారి,లేదు,లేదు. పై అధికారులు మోడల్ స్కూల్ పై విచారణ చేయమన్నారని మరొక సారి ఇలా ఒక దానికి ఒకటి పొంతన లేని సమాధానాలు తో అంతా గందర గోళం గా ఉన్నట్లు విచారణలో అవలంబించిన తీరును బట్టి తెలుస్తుంది..ఇక రెండో విషయాని వస్తే ముగ్గురు కమిటీ గా చెప్పుకుంటున్న వారిలో ఇద్దరు ఉపాధ్యాయులు, ఒక మండల విద్యా శాఖా అధికారి సభ్యులు గా ఉన్నారు. అయితే ఆ విద్యాశాఖ అధికారి కొన్ని కారణాలు వలన దూరంగా ఉన్నట్లు సమాచారం. ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఈ విచారణలో పాల్గొనడం తో అనేక అనుమానాలు ఉత్పన్నం అవుతున్నాయి. ఇదిలా వుండగా ఇక్కడ మోడల్ స్కూల్ పై వచ్చిన ఆరోపణలు పై జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి, స్పందించనట్లు గానే ఉన్నట్లు జరుగుతున్న పరిణామాలను బట్టి చూస్తే అర్థం అవుతోందని విమర్శలూ ఉన్నాయి. అంత్యంత విశ్వశనీయ వర్గాల ద్వారా వస్తున్న సమాచారం మేరకు వాటాలు ప్రకారం కొన్ని "సీట్లు" పంచుకున్న ప్రముఖ రాజకీయ నాయకులు ఈ విచారణ కు మోకాలు అడ్డుతున్నట్లు గుస గుసలు వినిపిస్తున్నాయి. ఇన్ని ఆరోపణలు ఎదుర్కొంటున్నా, వాటిని లెక్క చేయకుండా,ఇటీవలే నిభందనలు కు విరుద్ధంగా ఒక విద్యార్థినికి ప్రవేశం కల్పించడం విమర్శలకు తావిస్తోంది ఆ ప్రవేశం పొందిన విద్యార్థి పోటీ పరీక్ష రాసినా, 100 మంది మెరిట్ జాబితాలో ఆ పేరు ఆ పేరే లేదని సమాచారం. పోనీ వెయిటింగ్ లిస్టు లో ఉన్న11మందిలో ఉందా అంటే అందులో కూడా ఆ పేరు లేదని తెలిసింది. కేవలం రిమండేషన్ ప్రామాణికంగా తీసుకొని ప్రవేశం కల్పించారని ఆరోపనలు గుప్పు మంటున్నాయి. నిభందనలు కు వ్యతిరేకంగా జరిపిన ప్రవేశాలు అన్నీ కూడా నాయకుల సపోర్టు తోనే జరుపుతున్నట్లు పేరు తెలుపుటకు ఇష్టపడని ఒక ప్రముఖ ప్రజా ప్రతినిధి తన మనసులో మాట బయట పెట్టాడు. ఇది వరలో ఇవే మాటలు ప్రిన్స్ పాల్ నోటి వెంట కూడా వచ్చాయి. ఆ సాక్ష్యాలు సజీవంగానే ఇప్పటికీ ఉన్నాయి. ఇంత జరుగుతున్నా,ఇటు త్రీ మెన్ కమిటీ గా చెప్పుకుంటున్న విచారణ కమిటీ గానీ, అటు జిల్లా విద్యా శాఖా అధికారులు గానీ, ఈ మోడల్ స్కూల్లో జరిగే పరిణామాలపై నిజాలు నిగ్గు తేల్చేందుకు జాప్యం చేయడం, వివరాలు గోప్యంగా ఉంచడం విద్యా వ్యవస్థ పై తప్పుడు సంకేతాలు వెళ్ళే అవకాశం ఉంటుందని పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ఇన్నాళ్లు చీమ కుట్టిందని వార్త ల్లో ఆరోపనలు వస్తే "బస్తీ మే సవాల్" అంటూ,విమర్శలు, ప్రతి విమర్శలు,ధర్నాలు, రాస్తారోకోలు లు చేసి ఒకరి పై ఒకరు ఆరోపణలు చేసుకున్న ప్రజా ప్రతినిధులు మోడల్ స్కూల్ పై స్పందించక పోవడం వెనుక ఆంతర్యం ఏమిటి. దీనిపై ప్రజా ప్రతినిధులు కూడా స్పందించాల్సి ఉందని పలువురు కోరుతున్నారు.

**మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వివరణ :**

మోడల్ స్కూల్ లో అర్హత లేని వారికి ప్రవేశం ఇస్తున్నారన్న వచ్చిన ఆరోపణలు పై ప్రిన్స్ పాల్ వివరణ కోరగా ఈ స్పందించారు. మోడల్ స్కూల్ లో 6 తరగతి ప్రవేశం లో ఇంత వరకూ అనర్హులకు ప్రవేశం కల్పించ లేదన్నారు. 100 మెరిట్ సీట్లకు గానూ, 9 ఖాళీలు ఉన్నాయన్నారు. ఈ 9 సీట్లు కు వెయిటింగ్ లిస్ట్ లో ఉన్న 11 మందిలో 9 మందిని మాత్రమే తీసుకున్నామని మేజరు న్యూస్ కి తెలిపారు.

### ప్రమాదంలో కాలు పోగొట్టుకున్న స్నేహితుడికి
# ఆర్థిక సహాయం చేసిన స్నేహ బృందం



**కే.కోటపాడు, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** స్నేహమంటే ఇదేరా... కష్టమొచ్చిన, ఆపద వచ్చిన మేమున్నామంటూ ముందుకొచ్చిన వారే స్నేహితులు. అటువంటి సంఘటన ఇక్కడ జరిగింది. వివరాల్లోకి వెళితే అనకాపల్లి జిల్లా, కే.కోటపాడు మండలం చౌడవాడ పంచాయతీ శివారు పాచిలవానిపాలెం గ్రామంలో స్నేహితులతో సందడి చేశారు.ఇదే గ్రామానికి చెందిన కణి తి అప్పారావు( 36) గత నెల రోజులు క్రితం చౌడువాడలోని బైక్ యాక్సిడెంట్ కి గురయ్యాడు. అందులో కాళ్లు కి గాయాలు అయ్యాయి. ఈయనకు భార్య గౌరీ, ఇద్దరు ఆడపిల్లలు పూర్ణిమ, మధు శ్రీ ఉన్నారు.ఈ విషయాన్ని తెలుసుకున్న తోటి స్నేహితులంతా కలిసి స్నేహితుల దినోత్సవం పురస్కరించుకొని, ఆదివారం ఉదయం పాచిలవానిపాలెం బాధిత స్నేహితుడు అప్పారావు స్వగృహానికి చేరుకున్నారు. తన స్నేహితుడు అప్పారావును పరామర్శిస్తూ, పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు, సుమారుగా 50,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా స్నేహితులు పాచిల త్రినాధ్, కరక సరస్వతి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, మా స్నేహితులమంతా 2008 నుంచి 2012 దాకా కృష్ణా జిల్లా, పామర్రు లో ఒక ప్రైవేటు కంపెనీలో పనిచేస్తుండే వారమన్నారు. ఇప్పుడు పెళ్లిళ్లు చేసుకుని ఎవరికి వారు ఎక్కడెక్కడో ఉంటున్నామని, అయినా సరే స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని, ప్రతి ఏట అందరమూ ఒకచోట కలుసుకొని సెలబ్రేషన్ చేసుకోవడం జరుగుతుందన్నారు.అయితే ఈ ఏడాది మా తోటి పనిచేసిన స్నేహితుడు యాక్సిడెంట్ గురి కావడంతో మా ఆనందం అంతా స్నేహితుడి ఇంటి దగ్గరే, పరామర్శించుకుని, ఆర్థిక సాయం చేయడానికి వచ్చామని చెప్పారు.అప్పట్లో ఉద్యోగాలు చేసినప్పటికీ, ఇప్పటికీ మా స్నేహం ఇలాగే ఉంటుందని, అందరము ఒకే మాటపై ఉండి ముందుకు వెళ్తున్నామని చెప్పారు. స్నేహితుడు అప్పారావు కుటుంబాన్నిఅన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పారు.ఈ కార్యక్రమంలోస్నేహితులు వేచలపు జయ, కప్పల మాలతి, కే అరుణ, గోగాడ లోవ, లీలామణి, భవాని, బొత్స అప్పారావు, కే శ్రీను, రొంగలినాయుడు తదితరులు ఉన్నారు.

## కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి న్యాయం జరిగింది: ఎమ్మెల్యే బోనెల



**పార్వతిపురం, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో రాష్ట్రానికి సముచిత స్థానం తో పాటు న్యాయం జరిగిందని ఎమ్మెల్యే బోనాల విజయ్ చంద్ర అన్నారు. భాస్కర మినీ కళ్యాణ మండపంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు అధ్యక్షతన కేంద్ర బడ్జెట్ పై సెమినార్ ఆదివారం జరిగింది. ఈ సెమినార్ కు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ తనకు ఊహ వచ్చినప్పటి నుంచి ఎన్నో బడ్జెట్లు చూసానని ఈసారి కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి జరిగినంత న్యాయం గతంలో ఎప్పుడు జరగలేదని పేర్కొన్నారు . బ్యాగులు పట్టుకొని పత్రాలు చూపిస్తూ బడ్జెట్ ప్రకటించడమే చాలామందికి తెలుసు అని ఆ బడ్జెట్ వల్ల ఏ వర్గానికి ఎంత ప్రయోగం చేకూరుతుంది అన్న విషయాలను ఇప్పటి ప్రజలు క్షుణ్ణంగా ఆలోచన చేస్తున్నారన్నారు. గత ఐదేళ్ల వైకాపాలనలో రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని ఎమ్మెల్యే ఆరోపించారు. అప్పట్లో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను జగన్ సర్కారు దారి మళ్ళించిందని ఈ సందర్భంగా ప్రజలకు తెలిపారు. రహదారులపై నడవలేని పరిస్థితి గాడి తప్పిన ప్రాథమిక విద్యావ్యవస్థ, ధరల భారం ఇలా ప్రతి అంశంలోనూ అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడ్డారు రాష్ట్రానికి రాజధాని లేని పరిస్థితి. పోలవరం అగమ్య గోచరం.. ఇటువంటి తరుణంలో రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్లో పూర్తిస్థాయిలో ఊరట తగ్గిందని ఎమ్మెల్యే అన్నారు. వెనుకబడిన రాష్ట్రాల అభివృద్ధి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చే దిశగా ప్రణాళికాబద్ధంగా కదులుతుందని ఇప్పటికే పెంచిన పింఛన్లు అందించడం జరిగిందని పేర్కొన్నారు. కేంద్రంలో భాజపా రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ జనసేన, భాజపా హయాంలో ఇటు దేశం అటు రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించడం ఖాయమని ఆయన అన్నారు.టీడీపి సీనియర్ నాయకులు వెంకట నాయుడు పట్టణ ప్రముఖులు భాస్కరరావు బిఎంబి రావు పలువురు పాల్గొన్నారు.

# కేరళ తుఫాను బాధితులకు సంఘీభావ

### ఆనందపురం గ్రామంలో విరాళాలు సేకరణ



**కే కోటపాడు, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** కేరళలో వైనాడ్ లో ప్రళయ తుఫాను కారణంగా సుమారు 300 మంది చనిపోగా వేలాది మంది నిరాశులై దిక్కుతోచని స్థితిలో జీవనం సాగిస్తున్న తరుణంలో వారికి సంఘీభావంగా ఆనందపురం జంక్షన్ లో సంఘీభావనిధి విరాళాలు వసూలు చేయడం జరిగిందని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రొంగలి ముత్యాల నాయుడు ఆదివారం స్థానికు విలేకరులకు తెలిపారు. కార్యకర్తలు షాపు షాపు తిరిగి ప్రతి ఒక్కరిని, అలాగే ప్రజలను ప్రయాణికులను విరివిగా విరాళాలు వసూలు చేయడం జరిగింది. ప్రజలందరూ మరియు షాప్ యజమానులు ఎంతో సహృదయంతో విరివిగా విరాళాలు ఇవ్వడం జరిగింది. వారందరికీ సిపిఎం పార్టీ కే కోటపాడు మండలం కమిటీ కృతజ్ఞతలు తెలుపుతున్నామని సిపిఎం మండల పార్టీ కార్యదర్శి రొంగలి ముత్యాల నాయుడు చెప్పారు.

# గిరిజన గ్రామాల్లో వీధి లైట్లు వేయాలని ఆందోళన



దేవరాపల్లి, ఆగస్టు 4 మేజర్ న్యూస్ : మండలంలోని గరిసింగి పంచాయతీ శివారు గిరిజన గ్రామాలకు వెంటనే వీధి లైట్లు ఏర్పాటు చేయాలని శనివారం రాత్రి గిరిజన గ్రామాల్లో నిరశన కార్యక్రమం చేపట్టారు. అనంతరం గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బిటి దోర మాట్లాడుతూ గిరిజన గ్రామాల్లో వీధి లైట్లు లేక గిరిజనులు అడవి జంతువులు, పాములు భయంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కించుమండ, దోర్రచేరువు, కోత్తూరు, తాటిపూడి యాలంబైలు, సంతపాలెం, రేగులబంద, చింతల పాలెం గ్రామాల్లో గిరిజనులు కటికి చీకట్లో మగ్గి పోతున్నారని తెలిపారు. గిరిజన గ్రామాలకు వీది దీపాలు కూడా వేయలేని నిస్సాహాయిత స్థితిలో ప్రభుత్వ ఉందన్నారు. ఓట్లుకోసం ఎన్నికలప్పుడు గిరిజనులు చుట్టు తిరిగిన పాలకులు నేడు గిరిజనులు కష్టాలు పట్టించుకోవడం లేదని తెలిపారు. వెంటనే అన్ని గిరిజన గ్రామాలకు వీధి లైట్లు వేయాలని లేని పక్షంలో ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చేరుకు దేముడు, జన్నిదేముడు, బాబుజి సోములు తదితరులు పాల్గొన్నారు.

## చదవడం మాకిష్టం కార్యక్రమం

### -గ్రంథాలయ నిర్వాహకులు మధుసూదనరావు
### -అధిక సంఖ్యలో పాల్గొన్న పాఠకులు



**గరుగుబిల్లి, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో జిల్లా గ్రంథాల యసంస్థ కార్యదర్శి బోనెల లక్ష్మి ఆదేశాలు మేరకు ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమంను నిర్వహించారు. పద్యం లు, గద్యంలు మరియు క్రీడా పోటీలను విద్యా ర్థులకు నిర్వహించారు. ఈసం దర్భంగా శాఖా గ్రంథాలయం నిర్వా హకులు నల్ల మధుసూదన రావు మాట్లా డుతూ గ్రంథాలయాల్లో విద్యార్థులకు ఎంతో ఉపయోగపడే పలురకాల పుస్తకా లను సిద్ధం చేశామని వీటిని చదువు కోవాలని కోరారు. పోటీ పరీక్షలకు ఉపయోగ పడే పుస్తకాలు సిద్ధంగా ఉన్నాయ న్నారు. గ్రంథాల యంలో జిల్లా గ్రంథాల య సంస్థ కార్యదర్శి ఆదేశాలు మేరకు నిర్వహిస్తున్న చదవడం మాకిష్టం కార్యక్రమంను విజయవంతంగా నిర్వహిం చడంతో పాటు విద్యార్థుల కు చదువుపై ఆసక్తి కలిగించేలా పలు కార్య క్రమాలు నిర్వ హించడం జరిగిం దన్నారు. ప్రస్తుతం నిర్వహించిన చదవడం మాకిష్టం కార్య క్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని గ్రంథాలయ నిర్వాహ కులు మధుసూదనరావు తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం

### -అంగన్వాడీ కార్యకర్తలు ఎస్ అరుణ్ కుమారి, కె సుజాత
### -వల్లరిగుడబలో పౌష్టికాహారం ప్రదర్శన



**గరుగుబిల్లి, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** ప్రపంచ తల్లిపాలు వారోత్స వాల్లో భాగంగా మండల పరిధి లోని వల్లరిగుడబ గ్రామంలోని అంగన్వాడి కేంద్రాల్లో తల్లిపాలు వారోత్సవాలు సందర్భముగా పౌష్టికాహార ప్రదర్శన కార్య క్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని అంగన్వాడి వర్కర్లు ఎస్ అరుణ కుమారి, కె సుజాత, ఆధ్వర్యంలో తల్లిపాలు వారోత్సవాలకు సంబం ధించి ర్యాలీ నిర్వహిస్తూ కార్య క్రమం యొక్క ఆవశ్యకతను తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తల్లిపాలు వల్ల బిడ్డకు కలిగే ప్రయోజనాలను వివరించారు. తల్లిపాలు బిడ్డకు దివ్య ఔషధమని, అమృతంతో సమానం అని వారు తెలియ జేశారు. పుట్టిన బిడ్డకు ముర్రు పాలు తప్పని సరిగా త్రాగించాలని కోరారు. బిడ్డ పుట్టినరోజు నుండి క్రమం తప్పకుండా ఆరునెలల వరకు తల్లిపాలు బిడ్డకు త్రాగిం చాలని వివరించారు. తల్లిపాలు సంపూర్ణ ఆహారం అని అన్నారు. వీటిలో బిడ్డకు అవసరమైన అన్ని పోషకాలు ఉంటాయని, అలాగే వ్యాధి నిరోధకశక్తి కలుగుతుందని చెప్పారు. ఈకార్యక్రమంలో ఏ ఎన్ ఎం, ఆశవర్కర్లులు, గర్భిణీలు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం పట్ల హర్షం



**పార్వతీపురం, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** ఐటీడీఏ ద్వారా గిరిజన విద్యార్థులకు ,పాఠశాల విద్యాశాఖ ద్వారా ఇతర విద్యార్థుల కు ఉచిత భోజన, వసతి సౌకర్యాల తో "డిఎస్సీ శిక్షణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర కమిటీ నాయకులు పాలక రంజిత్ కుమార్, తాడంగి సాయిబాబులు హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి, విద్యా శాఖ మంత్రి తీసుకున్న ఉచిత డిఎస్సీ కోచింగ్ నిర్ణయం వల్ల ఎంతోమంది పేద అభ్యర్థులకు ఉపయోగ పడుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలిపారు.

### యువత చెడు అలవాట్లకు బానిస కావొద్దు
## భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు

### స్పీకర్ అయ్యన్నపాత్రుడు యువతకు పిలుపు



**నర్సీపట్నం, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా యువ సమ్మేళనం కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్న పాత్రుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన చేతుల మీదుగా మొక్కలు నాటారు. జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ, సత్య సాయిబాబా సేవలు ఎనలేనివని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్‌లో 1008 గ్రామాలు దత్తత తీసుకొని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సత్య సాయి బాబా విద్య, వైద్యం పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని, వారి పేరుమీద మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ ద్వారా ఎంతో మందికి వైద్యం అందించినట్లు తెలిపారు. ముఖ్యంగా, యువత చెడు అలవాట్లతో భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని, వారు సరైన దారిలో నడిస్తే కృషి ద్వారా ఏదైనా సాధించగలరని స్పీకర్ అయ్యన్న భావన వ్యక్తం చేశారు.

## ఘనంగా స్నేహితుల దినోత్సవం



**దేవరాపల్లి, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఫ్రెండ్షిప్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు మహిళ సభ్యులందరూ ఒకరినొకరు ఫ్రెండ్షిప్ డే శుభాకాంక్షలు తెలుపుకుంటూ కేక్ కట్ చేసి ఆనందంగా రోజంతా వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో యువత మహిళలు స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా సంఘం మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.